నిజం న్యూస్ ఛానల్లో పని చేయడానికి రిపోర్టర్లు కావలెను. 9848581888
News
Voice of Truth

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 25-03-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 31 | పేజీలు: 4 | వెల: రూ.1/-

### తెలియకుండా ఇలా చేస్తుంటే...

మన రోజువారీ జీవితంలో చేసే కొన్ని పనులు, కొన్ని రకాల అలవాట్లు, నిర్లక్ష్యం చేసే కొన్ని అంశాలు మన జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపుతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వీటితో మనపై ప్రభావం పడుతుందని ఏమాత్రం గుర్తించలేకుండా, మనకు తెలియకుండానే అనుసరిస్తూ ఉంటామని వివరిస్తున్నారు. ఈ పనులు, అలవాట్లను గుర్తించి, మార్చుకోవడం ద్వారా జ్ఞాపక శక్తిని మెరుగుపర్చుకోవచ్చని సూచిస్తున్నారు.

## ఉత్కంఠ పోరులో ఢిల్లీదే విజయం



- ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ X ఢిల్లీ క్యాపిటల్స్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఢిల్లీ జట్టు
- 20 ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగులు చేసిన లక్నో

మార్చి23,(నిజం చెపుతాం) విశాఖ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు నికోలాస్ పూరన్, మిచెల్ మార్ష్ రెచ్చిపోయి ఆడారు. ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ లో వీరిద్దరూ పరుగుల వర్షం కురిపించడంతో లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో ఢిల్లీ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఓపెనర్ ఐడెన్ మార్క్రమ్ ధాటిగా ఆడే ప్రయత్నంలో 15 పరుగుల చేసి అవుటయ్యాడు. అక్కడ్నించి నికోలాస్ పూరన్, మిచెల్ మార్ష్ విధ్వంసక బ్యాటింగ్ తో విశాఖ స్టేడియం హోరెత్తిపోయింది. ఇద్దరూ సిక్సులు, ఫోర్లలతో విరుచుకుపడ్డారు. పూరన్ 30 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సులతో 75 పరుగులు చేయగా... మార్ష్ 36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సులతో 72 పరుగులు చేశాడు. వీరిద్దరూ అవుటైన తర్వాత లక్నో స్కోరు నిదానించింది. చివర్లో డేవిడ్ మిల్లర్ భారీ షాట్లు కొట్టడంతో లక్నో స్కోరు 200 మార్కు దాటింది. మిల్లర్ 19 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 27 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ (0) డకౌట్ అయ్యాడు. ఆరు బంతులు ఆడినా ఒక్క పరుగు కూడా చేయకుండా వెనుదిరిగాడు. శార్దూల్ ఠాకూర్ ది కూడా అదే పరిస్థితి. అతడు కూడా డకౌటే. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3, కుల్దీప్ యాదవ్ 2, విప్రాజ్ నిగమ్ 1, ముఖేశ్ కుమార్ 1 వికెట్ తీశారు.

## నగరంలో నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకాడటం లేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- యువకుడు అత్యాచారయత్నం చేయడంతో ఎంఎంటీఎస్ నుండి దూకిన యువతి
- గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి
- ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిగేలా చూడాలి
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను డిమాండ్ చేస్తున్నానని 'ఎక్స్' వేదికగా ఆయన విజ్ఞప్తి

హైదరాబాద్,మార్చి23,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో పట్టపగలు నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకాడటం లేదని, ఇందుకు ఎంఎంటీఎస్ రైలు నుంచి ఒక యువతి దూకిన ఘటనే నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అత్యాచారయత్నం నుంచి తప్పించుకోవడానికి ఓ యువతి కదులుతున్న రైలు నుంచి దూకవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరమని కేటీఆర్ అన్నారు.ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిగేలా చూడాలని...

2



## కాంగ్రెస్ పాలనలో ధనలక్ష్మి మాయమవుతోంది

- రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం
- ప్రధాన మంత్రిని గజ్వేల్‌కు తీసుకు వచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్న హరీశ్ రావు
- కేసీఆర్ హయాంలో ధాన్యలక్ష్మి తాండవం చేసిందన్న మాజీ మంత్రి

2



## రాహుల్ గాంధీ పౌరసత్వంపై కేంద్రానికి నాలుగు వారాల గడువు

- నాలుగు వారాల్లో పౌరసత్వం అంశం తేల్చాలన్న అలహాబాద్ హైకోర్టు
- తదుపరి విచారణ ఏప్రిల్ 21వ తేదీకి వాయిదా వేసిన కోర్టు
- కొన్నాళ్లుగా రాహుల్ గాంధీ పౌరసత్వం అంశంపై వివాదం

2





## సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలి...

### సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలి

- సహాయక చర్యల పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్ ను నియమించాలన్న రేవంత్
- సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని ఆదేశం
- నిపుణుల సలహాలతో ముందుకు వెళ్లాలని సూచన
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి23,(నిజం చెపుతాం) ఎస్ఎల్బీసీ టన్నెల్ లో సహాయక చర్యలు చేపట్టి నెల రోజులు దాటినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. ఇప్పటి వరకు ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఈ క్రమంలో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు.సహాయక చర్యలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని చెప్పారు. సహాయక చర్యలకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులను త్వరగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా సహాయక చర్యలను నిపుణుల సలహాలతో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.రిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమ తులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్య వేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం

## ప్రజాసమస్యలు ప్రస్తావనకు రావడం లేదు

- కేసీఆర్ శాసనసభకు హాజరుకావడం లేదని గజ్వేల్ ప్రజలు పాదయాత్రతో వచ్చి ఫిర్యాదు చేశారు
- గజ్వేల్ నుంచి నర్సారెడ్డి సారథ్యంలో వందలాది మంది వచ్చి తనను కలిశారన్న ముఖ్యమంత్రి
- పాదయాత్రతో వచ్చి తనను కలిశారన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి23,(నిజం చెపుతాం) మాజీ ముఖ్యమంత్రి, శాసనసభ్యుడు కె. చంద్రశేఖర్ రావు శాసనసభకు హాజరుకాకపోవడం వల్ల తమ నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యలు సభలో ప్రస్తావనకు రావడం లేదని గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన పలువురు తనకు ఫిర్యాదు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ ద్వారా తెలియజేశారు.గజ్వేల్ నియోజకవర్గం నుంచి నర్సారెడ్డి సారథ్యంలో వందలాది మంది పాదయాత్రగా వచ్చి తనను కలిశారని ముఖ్యమంత్రి తెలిపారు. వారిని చూస్తే ఆనాడు



గజ్వేల్ గడ్డపై నిర్వహించిన 'దళిత – గిరిజన దండోరా' కార్యక్రమం గుర్తుకువచ్చిందని ఆయన అన్నారు.





## ప్రజావాణిలో హైడ్రాకు 63 ఫిర్యాదులు

- ప్రభుత్వ భూములు కాపాడాలంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు
- పలుకుబడి కలిగిన వ్యక్తులు కబ్జా చేస్తున్నట్లు ఫిర్యాదులు
- పాఠశాలలు, పిల్లలు ఆడుకునే స్థలాలను కూడా కబ్జా చేస్తున్నారని ఫిర్యాదులు
- ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం

2

## జస్టిస్ యశ్వంత్ వర్మను విధుల నుంచి తొలగింపు

- జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం
- నోట్ల కట్టలు బయటపడినట్టు వార్తలు
- ఆయనను న్యాయపరమైన విధుల నుంచి తప్పించిన ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రర్



న్యూఢిల్లీ,మార్చి23,(నిజం చెపుతాం) ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో పెద్ద మొత్తంలో నగదు కట్టలు బయటపడ్డాయన్న వార్తలు తీవ్ర కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధుల నుంచి తప్పిస్తూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ ప్రకటించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది.జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు పోలీసులు తీసిన వీడియోలో కాలిపోయిన నోట్ల కట్టలు కనిపించాయి. ఈ వీడియోను ఢిల్లీ పోలీస్ కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు.

# నగరంలో నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకడటం లేదన్న కేటీఆర్

ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిగేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను డిమాండ్ చేస్తున్నానని 'ఎక్స్' వేదికగా ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీసులు, తెలంగాణ మహిళా-శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ బాధితురాలికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఈ అంశం రైల్వేల పరిధిలో ఉన్నప్పటికీ, ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు అని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నట్లు ఈ ఘటన ద్వారా వెల్లడవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. నేరస్థులు పట్టపగలు దారుణమైన నేరాలు చేయడానికి ఎందుకు భయపడటం లేదని ఆయన ప్రశ్నించారు. అనంతపురం జిల్లాకు చెందిన యువతి సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు ఎంఎంటీఎస్ రైలులో వెళుతోంది. ఆమె మహిళల కోచ్ ఎక్కింది. ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఘటన జరిగినప్పుడు బోగీలో ఆమె ఒక్కతే ఉండటం గమనించి యువకుడు అత్యాచారయత్నం చేశాడు. దీంతో ఆమె కొంపల్లి సమీపంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందకు దూకింది. గాయపడిన ఆమెను పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనలో ధనలక్ష్మి మాయమవుతోంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గజ్వేల్ అభివృద్ధిపై విమర్శలు చేశారని, ఇప్పుడు కూడా అదే ధోరణి కొనసాగిస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ శాసనసభకు హాజరుకాకపోవడం వల్ల నియోజకవర్గ సమస్యలు పరిష్కారం కావడం లేదని గజ్వేల్ నాయకులు తనను కలిశారని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు స్పందించారు. రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు, దివాలాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్‌కు, గజ్వేల్‌కు మధ్య తల్లీపిల్లల అనుబంధం ఉందని ఆయన అన్నారు. గజ్వేల్‌ను ఇతర పట్టణాలకు ఆదర్శంగా కేసీఆర్ తీర్చిదిద్దారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్ అంటే కక్షలు, దాడులకు నిలయంగా ఉండేదని, కేసీఆర్ వచ్చాక ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని అన్నారు. ప్రధాన మంత్రిని కూడా గజ్వేల్‌కు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దేనని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్‌లోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందించారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవి రావడం లేదని ఆయన ఆరోపించారు. కేసీఆర్ కృషితో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ జలాలతో ధాన్యలక్ష్మి తాండవం చేసిందని అన్నారు. ఈరోజు రేవంత్ రెడ్డి పాలనలో ధనలక్ష్మి మాయమైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల ధరలు పడిపోతున్నాయని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్‌లోని పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు. గజ్వేల్‌లో ఆయన చేసిన అభివృద్ధి ఎక్కడైనా కనిపిస్తుందని అన్నారు. ఈ నియోజకవర్గానికి కలగా మిగిలిన రైలును కూడా తీసుకువచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి పని అయినా జరిగిందా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలు అల్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు.

# రాహుల్ గాంధీ పౌరసత్వంపై కేంద్రానికి అలహాబాద్ కోర్టు నాలుగు వారాల గడువు

రాహుల్ గాంధీ పౌరసత్వం వ్యవహారంలో అలహాబాద్ హైకోర్టు కేంద్ర ప్రభుత్వానికి గడువు విధించింది. ఈ అంశంపై నాలుగు వారాల్లో స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. కేసు విచారణకు ఎనిమిది వారాల గడువు కావాలని కేంద్రం కోరగా, న్యాయస్థానం నాలుగు వారాల గడువును మాత్రమే మంజూరు చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 21వ తేదీకి లక్నో బెంచ్ వాయిదా వేసింది. ఈ వ్యవధిలో కేంద్ర ప్రభుత్వం స్టేటస్ రిపోర్టును కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. రాహుల్ గాంధీ పౌరసత్వం అంశం కొంతకాలంగా వివాదాస్పదంగా ఉంది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, ఆయన భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి, కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. బ్రిటన్‌లో నమోదైన ఒక కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని సుబ్రహ్మణ్యస్వామి ఆరోపిస్తున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో రాహుల్ గాంధీ తనను తాను బ్రిటన్ పౌరుడిగా పేర్కొన్నారని ఆయన తెలిపారు. దీని ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌరసత్వ చట్టం, 1955ని రాహుల్ గాంధీ ఉల్లంఘించారని ఆయన పేర్కొన్నారు.

# ప్రజావాణిలో హైడ్రాకు 63 ఫిర్యాదులు

హైదరాబాద్‌లోని చెరువులు, నాలాలు, కుంటలు, ప్రభుత్వ భూముల కోసం పని చేస్తున్న హైడ్రాకు ప్రజావాణిలో 63 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ఫిర్యాదులను స్వీకరిస్తోంది. ఈ క్రమంలో, ప్రభుత్వ భూములు కాపాడాలంటూ ఈరోజు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. ప్రజల అవసరాలకు ఉద్దేశించిన భూమిని స్థానికంగా పలుకుబడి కలిగిన వ్యక్తులు కబ్జా చేస్తున్నారని, వాటిని కాపాడాలని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పాఠశాలలు, పిల్లలు ఆడుకునే స్థలాలను కూడా కొంతమంది కబ్జా చేసినట్లు ఫిర్యాదుల్లో ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నారు. ఫుట్‌పాత్‌లను, సర్వీసు రోడ్డులను వదలకుండా తోపుడు బళ్ల నుంచి ఏకంగా డబ్బాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారని, వాటిని తొలగిస్తే ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న నివాస ప్రాంతాలకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని పలువురు పేర్కొన్నారు. చెరువుల్లో వ్యవసాయం చేసుకోవడానికి మాత్రమే పరిమితమవ్వాల్సిన శిఖం భూములలో పక్కన పట్టా భూమి సర్వే నంబరు చూపించి అనుమతులు తీసుకుని ఇళ్లు కట్టేస్తున్నారని ఫిర్యాదులందాయి. దీంతో తాము వ్యవసాయ భూమిని కోల్పోవాల్సి వస్తోందని వాపోతున్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిసి రోడ్ల నిర్మాణం



సంస్థాన్ నారాయణపురం,వెంకం బావి తండా,మార్చి24,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం వెంకమ్ బావి తండా లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహాయంతో ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ల నిర్మాణం చేయడం జరుగుతుంది. ఈ యొక్క సిసి రోడ్ల నిర్మాణం పనులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నర్సింహ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి,ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్,నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పానుగోతు బాలు నాయక్,వెంకం బావి గ్రామ శాఖ అధ్యక్షులు పానుగోతు కృష్ణ నాయక్,నారాయణపురం ఎస్సీ ఎస్టీ మండల అధ్యక్షులు రమేష్ నాయక్,చిలువేరు శంకర్,రిపోర్టర్ సింగం కృష్ణ,వడ్య శంకర్,మాజీ సర్పంచ్ శుక్రు నాయక్,పనుగోతు సుదీప్,జాట్రోతు రాజు,జగ్రామ్,రమేష్,పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పేపర్ లీక్ చేదించిన పోలీసులు

## - రంగంలో ముగ్గురు సీఐలు, ఆరుగురు రిమాండ్ చేశారు



నకిరేకల్ మార్చి 24 ( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణంలోని ఎస్ ఎల్ బి సి గురుకుల పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి తెలుగు ప్రశ్నపత్రం లీకైన కేసులో 11మందిని అరెస్టు చేశారు ఈ వ్యవహారాన్ని ఎస్పీ సీరియస్గా తీసుకొని ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కేసును నకరేకల్ శాలిగౌరారం సిఐలు రాజశేఖర్ కొండల్ రెడ్డి తో పాటు మరో సిఐ కూడా రంగంలోకి దిగి శుక్రవారం అర్ధరాత్రి వరకు నల్గొండ డి.ఎస్.పి శివారెడ్డి నకిరేకల్ పోలీస్ స్టేషన్లో మకాం వేసి పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ పోతుల గోపాల్ డిపార్ట్మెంట్ అధికారి రామ్మోహన్ రెడ్డిని విచారించి వారి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్నారు సదరు విద్యార్థిని తల్లిదండ్రులని పిలిపించి విచారించారు ఎట్టకేలకు ఆరుగురిని రిమాండ్ కు తరలించారు ఏ 1 చిట్ల ఆకాష్ ఏ 2 బండి శ్రీనివాస్ ఏ 3 చిట్ల శివ ఏ 4 గుడుగుంట్ల శంకర్ ఏ 5 బ్రహ్మదేవర రవిశంకర్ ఏ 6 మైనర్ బాలుడిని నకిరేకల్ పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ముందు హాజరు పరిచారు

## నా ప్రమేయం లేదు నిజం చెపుతాం తో విద్యార్థిని ఝాన్సీ...

నేను ఫస్ట్ నుండి నగరికల్ పట్టణంలోని కృష్ణవేణి స్కూల్లో చదువుతున్నాను నాకు ఇప్పటివరకు ఏ సబ్జెక్టులోనైనా 80% పైనే వస్తాయి క్లాసులో నేను టాపర్ గా ఉండే విద్యార్థిని నేను పదవ తరగతి తెలుగు పరీక్ష రాస్తున్న క్రమంలో ఎవరు గుర్తు తెలియని వ్యక్తి వచ్చి కిటికీ దగ్గర పేపర్ చూపించమని ఒత్తిడి తెచ్చి ఫోటో తీసుకొని వెళ్ళాడు ఈ విషయంలో పోలీసులు ఏం చేస్తున్నారు కూడా చూసుకోవలసిన బాధ్యత ఉంటుంది ఇందులో నా ప్రేమే ఏముంది నన్నెందుకు డి బార్ చేస్తారు ప్రశ్న పత్రం ఫోటో తీసి ఎందుకు సహకరించాలని బలవంతంగా నాతో సందకం పట్టించుకున్నారు నాకు కాపీ కొట్టి రాయవలసిన పరిస్థితి లేదు . నాకు పరీక్షలు రాయడానికి అనుమతి ఇవ్వాలి సప్లమెంటరీ అనేది ఉండొద్దు ఈ పరీక్షలోనే నాకు అవకాశం కల్పించే న్యాయం చేయాలి

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

## - లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం,మార్చి24, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన దోసర్ల కుమార్ కు 26,000 ఇరవై ఆరు వేల సీఎం అండ్ రిలీఫ్ ఫండ్ చెక్కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయింది. ఈ యొక్క చెక్కును లబ్ధిదారునికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు,పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రాపర్తి సురేష్ గౌడ్ ఆర్థిక సహాయం



సంస్థాన్ నారాయణపురం,మార్చి24, (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన చింతకింది రాములు ఇటీవల మరణించగా నేడు వారి దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మృతుని కుటుంబానికి 5000/- ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,జక్కిడి యాదిరెడ్డి,ఉప్పల శ్రీను,చిలువేరు శంకర్,చింతకింది ఉషా,శికిలమెట్ల ప్రభాకర్,బొమ్మగొని రమేష్,ఏరోళ్ళ లింగస్వామి,పేర రమేష్,ఏరోళ్ళ రాములు,తదితరులు,పాల్గొన్నారు.

# నరసింహుడీ సేవలో త్రిపుర హైకోర్టు జస్టిస్



యాదగిరిగుట్ట,మార్చి24(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానాన్ని,సోమవారం త్రిపుర హైకోర్టు జస్టిస్ టి.అమర్‌నాథ్ గౌడ్ కుటుంబ సమేతంగా సందర్శించారు. అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధాన ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందజేయగా. ఈవో భాస్కర్ రావు స్వామి వారి ఫోటో,ప్రసాదం అందజేశారు.

# ఆదర్శ మహిళలు బుర్రకథ ప్రదర్శన

తిరుమలగిరి సాగర్ నిజం న్యూస్ మార్చి 24 సునీతా విలియమ్స్ చూడరా బై అంతరిక్షమునకేగేరా సై అంటూ సునీతా విలియమ్స్ తన అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా ముగించుకొని వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల రంగుండ్ల తండ నందు 7వ తరగతి విద్యార్థినిలు అంగోతు పూజ, ఆంగోతు అనిత, పోలెబోయిన రమ్య ఆదర్శ మహిళలు అనే బుర్రకథను ప్రదర్శించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు ఉపాధ్యాయుడు చింతరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు అవకాశం కల్పిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని ఉదాహరణకు రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరాగాంధీ, నేటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సునీతా విలియమ్స్. మొదలైన వారు ఆదర్శ మహిళలుగా ఎదిగారని వారిని ఎప్పుడూ కూడా చిన్నచూపు చూడవద్దని పేర్కొన్నారు. మహిళలు నేటికీ అణచివేయబడుతున్నారు కొద్ది మంది మాత్రమే ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొందుతున్నారు కానీ రాజకీయ, పరిశోధనా, సైనిక రంగాల్లో వారికి తగిన అవకాశాలు లభించడం లేదని ఆయా రంగాల్లో వారికి స్వేచ్ఛను కల్పిస్తూ పూర్తి స్థాయిలో అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వెంకటరమణ, విజిత, చైతన్య, ఆర్. రాజేష్, యాదయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రికరణ పై ఉప-మిషన్ పథకం

## - ధరఖాస్తులకు మహిళా రైతుల నుండి ఆహ్వానం.
## - మండల వ్యవసాయ అధికారి- రెహానా.



డిండి(గండ్లపల్లి) మార్చి 24 నిజం చెపుతాం న్యూస్:వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పై ఉప -మిషన్. పథకం ద్వారా 50%రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి. రెహానా ఒక ప్రకటనలో తెలియజేశారు, మండలంలోని మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మొత్తం 17యూనిట్లు మండల పరిధిలో రాయితీపై అందించ నున్నమని తెలిపారు. 5బ్యాటరీ స్ప్రేయర్లు ,,తైవాన్ స్ప్రెయర్లు05,రోటోవీటర్లు 03,కల్టీవీటర్ కేజీ వీల్ లు 03,సీడ్ కమ్ ఎరువుల డ్రిల్1, వున్నాయన్నారు. రాయితీ నీ పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదై వుండాలి. భూమి పాస్ బుక్,ఆధార్ కార్డు,ట్రాక్టర్ ఆర్ సి ,(ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే) దరఖాస్తులు ఈనెల 31 తేదీ లోపల అసిస్టెంట్ వ్యవసాయ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ సంవత్సరం కేవలం మహిళా రైతులకు మాత్రమే ఇవ్వబడును. ఈ రాయితీని పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదు ఉండాలి. ట్రాక్టర్ పరికరాల కోసం అప్లికేషన్ చేసేవారు ఆర్ సి ఆడవారి పేరు మీద లేకున్నా భర్త పేరు మీద ఉన్న దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. దరఖాస్తులకు చివరి తేదీ 31-03-2025 సాయంత్రం ఐదు గంటల వరకు అసిస్టెంట్ వ్యవసాయ అధికార్లకు సమర్పించాలని ఈ సందర్భంగా డిండి మండల వ్యవసాయ అధికారి అధికారి రెహానా తెలిపారు.

# మాజీ ఎంపీటీసీ బొడ్డు నాగరాజు గౌడ్ ఇంట్లో విషాదం



మునుగోడు మార్చి 24 (నిజం న్యూస్): మునుగోడు ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ మాతృమూర్తి పార్వతమ్మ పార్థివ దేహానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డోటి వెంకన్న, ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పందుల మల్లేష్, మాజీ ఎంపీపీ కర్ణాటీ స్వామి యాదవ్,మునుగోడు బిసి సంఘం మండల ప్రధానకార్యదర్శి బొల్లం సైదులు యాదవ్,పందుల పర్వతాలు,నల్లగంటి మల్లేష్,మారగోని అంజయ్య గౌడ్,పందుల అశోక్,సునీల్ సులేమాన్,గాదపాక ప్రభాకర్,పోలే రాజు, తదితరులు పాల్గొన్నారు...

# గంగ దేవమ్మ పండగ హాజరైన దైద రవీందర్



నకిరేకల్ మార్చి 24( నిజం చెపుతాం )భీమారం గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టిపల్లి వీరయ్య యాదవ్(జగన్) నిర్వహించిన గంగ దేవమ్మకు ముక్కు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి భీమారం తాజా మాజీ ఎంపిటిసి బడుగుల రవీందర్ యాదవ్ భీమవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ బడుగుల చంద్రశేఖర్ యాదవ్ ప్రవీణ్ కీసరి శ్రీనివాస్ రవి బడుగుల చందన్ భార్గవ్ లింగస్వామి వెంకటేష్ నాగరాజు చిన్న నాగయ్య ప్రశాంత్ సుజిత్ నాగచైతన్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందజేస్తమనడం సంతోషకరం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దం గుల నరసింహ



సంస్థాన్ నారాయణపురం,మార్చ్24,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం అందజేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,తెలియజేయడం,ఈనెల 30న హుజూర్ నగర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలియజేయడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంతోషకరమని కాంగ్రెస్ భువనగిరి జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ తెలియజేశారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేస్తుందని చెసేదే చెబుతుందని,రాజీవ్ యువ వికాస్ పథకాన్నికూడా నిరుద్యోగ యువత వారి యొక్క అర్హతను బట్టి దరఖాస్తులు చేసుకోవాలని,కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి..

### - పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

మునుగోడు మార్చి 24 (నిజం న్యూస్): భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మునుగోడు సత్య ఫంక్షన్ హాల్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మునుగోడు మండల 11 మహాసభలో అయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ మహాసభ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు చాపల శ్రీను, మండల కార్యదర్శి దుబ్బ వెంకన్న, కార్యదర్శి బెల్లం శివయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఈథ యాదయ్య, పందుల పెద్ద నరసింహ, మేకల కృష్ణయ్య, ఈదరాములు, జీడిమడ శీను, పందుల మార య్య, ఏరుకొండ నాగేష్, యాసరాని ఎంకన్న, దొమ్మాటి గిరి, భీమనపల్లి స్వామి, బండారి శంకర్మాల్యాద్రి, చిన్న నరసింహ,తదితరులు పాల్గొన్నారు




## ప్రత్తిపాడు జడ్.పి హైస్కూల్ లో సమస్యలు పరిష్కరించాలి

### - ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు డిమాండ్.



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు నిజం బ్యూరో( రామరాజు) మార్చి 24 :-కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో ప్రత్తిపాడులో ఉన్న ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ స్కూల్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి ఎస్ఎఫ్ఐ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరి బాబు, జిల్లా నాయకులు మణికంఠ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం నుంచి కూడా స్కూలుకి ఎటువంటి ప్రహరీ లేకపోవడంతో అపరిచితుల రాకపోకలు, పాఠశాల వెనకాల ఉన్న రోడ్డు మార్గంలో నందు కేకలు వేసుకుంటూ విద్యార్థుల్ని ఇబ్బంది పెట్టడం జరుగుతుంది. పాఠశాలో 650 మంది విద్యార్థులు ఉండగా 65 బెంచీలు మాత్రమే ఉన్నాయి. బెంచ్ కి ముగ్గురు చప్పున కూర్చుంటే ఇంకా పెద్ద బెంచీలు 151 కావాలి అదే గనుక బెంచీకి ఇద్దరు కూర్చుంటే చిన్న బెంచిలు 260 కావలి.పాఠశాల నందు విద్యార్థులకు మంచినీటి కోసం ఆర్ ఓ ప్లాంట్ పనిచేయు స్థితిలో లేదు ఏర్పాటు చేయవలసిందిగా మరియు విద్యార్థులకు వేసవి కాలంలో ప్రతి తరగతి లో ఫ్యాన్లు లేవు.అందువలన పాఠశాల మౌలిక సౌకర్యాలు కల్పించి, సమస్యలు పరష్కరించాలి అని డిమాండ్ చేశారు.

## మార్చి 25న చలో హైదరాబాదును జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్

తుర్కపల్లి, మార్చ్ 24(నిజం చెపుతాం) :తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తుర్కపల్లి ఎంపీడీవో ఎంపీవో కి నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు గత ఐదు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచి కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు అన్నారు.పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని జీవో నెంబర్ 51 నీ సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిర్లన్నింటినీ కొనసాగించాలని ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని పంచాయతీల అవసరాల ప్రతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలని,మరణించిన కార్మికులకు దహన సంస్కారాలకు 20వేల రూపాయలు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికై గ్రామపంచాయతీ కార్మికులు కుటుంబాలతో సహా హైదరాబాదుకు తరలిరావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం,గ్రామపంచాయతీ కార్మిక నాయకులు ధనావత్ మల్లేష్,బూసి శేఖర్,కృష్ణ,లక్ష్మీ నరసయ్య, సిహెచ్ కృష్ణ,నల్ల కరుణాకర్, మాలోత్ బాచ్య నాయక్,తూటి గణేష్, కోట లావణ్య, గడ్డమీది లక్ష్మి,సుగుణమ్మ,మల్లయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీలలో పి ఫోర్ సర్వే...




కాకినాడ జిల్లా కోరంగి గ్రామపంచాయతీ కోరంగి నిజం బ్యూరో( రామరాజు) మార్చి 24 :-గ్రామ పంచాయతీలలో పి 4 సర్వే ది 8-03-2025 నుండి ది 18-03-2025 వరకు సచివాలయ సిబ్బంది చేత నిర్వహించడం జరిగినది. సదరు పి 4 సర్వే సమాచారం యందు మార్పులు ఉన్న యడల గ్రామపంచాయతీ వద్ద సరి చేయుట గ్రామ ప్రజల అవగాహన నిమిత్తం ఈరోజు అనగా ది 24-03-2025 సోమవారం ఉదయం 11.00 గంటలకు కోరంగి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శ్రీమతి పెయ్యల మంగేష్ వారి అధ్యక్షతన పి 4 సర్వే గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజెవిరమణ, యంపిటిసి రత్నకుమారి, వార్డు సభ్యులు సంగాడి శ్రీనివాస్,పెసింగి తాతాజీ వర్మ,బ్రేక్ కాటవేణి, కృష్ణ వేణి,కడలి శ్రీను, ఎక్స్ సర్పంచ్ బర్రె బుజ్జి, ప్రజాసంఘాలు నాయకులు టేకుమూడి ఈశ్వరరావు,వల్లు రాజబాబు, నాయకులు టేకుమూడి సత్యనారాయణ,పెయ్యాల శ్రీనివాస్,దాసరి వేణు,రేవు వాసు, నాగేశ్వరరావు చంటి,సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ ల వర్ధంతి

### - షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు యువతకు ఆదర్శం: బొడ్డుపల్లి వెంకటరమణ

### - షాహిద్ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి

డిండి (గుండ్ల పల్లి)మార్చి 24 (నిజం చెపుతాం న్యూస్).డిండి మండల కేంద్రంలోని సిపిఐ ప్రజాభవన్లో నిర్వహించిన షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ గార్లు మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లను చంపగలరేమో కానీ వారి ఆదర్శాలను మాత్రం కాదు అనీ దేశం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఉరికంబమెక్కిన విప్లవ ధ్రువతారలు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని అదేవిధంగా భారత బానిస సంకెళ్ళు విడిపించేందుకు ఉరికొయ్యలను ముద్దాడి దాస్య శృంఖలాల విముక్తికై ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి ఉరికంబంపై కూడా గర్జించి



ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించిన స్వాతంత్ర సమర యోధులనీ వీరులకి మరణం లేదు అనీ షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు దేశ స్వాతంత్రం,స్వేచ్ఛ, సమానత్వానికై అందరిలా కాకుండా విభిన్న మార్గంలో విప్లవ బాటలో నడిచారని వారిని (మార్చి23, 1931) న ఉరి తీయడం జరిగింది వారు ఉరి తాడును ముద్దాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ప్రాణాలర్పించారని మాలాంటి యువతరానికి మార్గదర్శి.పోరాటాలకు నిలువెత్తు నిదర్శనం.స్వాతంత్ర్య పోరాటంలో యువ రక్తంతో దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన త్యాగశీలిలు.నేటి యువతకు ఆదర్శప్రాయులే కాకుండా రోల్ మోడల్స్ అనీ మీ త్యాగం వృధా కాదు మీరు కన్న సమసమాజ స్వప్నం స్వప్నంగా మిగిలిపోదు మీ ఆశయాలను మా కన్నుల నిండా నింపుకున్నాం,మీ స్ఫూర్తినందుకొని నడుస్తున్న వాళ్లం మీరు నడిచిన బాటలోనే ఎర్రపూలు పూయిస్తాం,రేపు ఉదయించబోయే సూర్యుని సాక్షిగా సమసమాజపు జెండాని ఎగరేసి మీ వారసత్వాన్ని కొనసాగిస్తూ సామ్రాజ్యవాద,మతోన్మాదాలకు వ్యతిరేకంగా అసమానతలు లేని సమాజం కోసం ఉద్యామిస్తాం.నేటి యువత కూడా భగత్ సింగ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని,బెట్టింగ్ యాప్ లకు మరియు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని వాటి ప్రమాదంలో పడకూడదని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ గారు,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆర్కపల్లి మహేష్, ఎలిమినేటి నరేష్,శ్రీకాంత్,ఏఐఎస్ఎఫ్ సుశాంత్,డిండి మండల కన్వీనర్ బాను,అరుణ్,చరణ్, జంగయ్య, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,మార్చి24, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లలో నీళ్లు లేక వరి చేనులు అన్ని ఎండిపోతున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,మండలంలోని పలు రైతుల వరి చేన్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండలానికి ఎటువంటి సాగునీరు ప్రాజెక్టు లేదు కావున మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరూ అనాదిగా భూగర్భ జలాల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ వస్తున్నారు కానీ వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పొట్టకొచ్చిన వరి చేన్లు ఎండిపోవడంతో ఆరుగాలం కష్టపడి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి వరి రైతులందరూ తీవ్ర నష్టాలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి,సంస్థాన్ నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని,ఎండిపోయిన వరి పంటకు ప్రతి ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురై రైతులు నష్టాలపాలు కాకుండా సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగునీటి ప్రాజెక్టులు తీసుకురావాల్సిన బాధ్యత ఈ జిల్లా మంత్రులైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి,మీద ఉన్నదని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,జిల్లా నాయకులు వంగరి రఘు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్,సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు గవ్వల ఆంజనేయులు,బద్దం బాలరాజ్ గౌడ్,కొమిశెట్టి నవీన్,తదితరులు,పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్యశాఖ కాకినాడ నగర అధ్యక్షుడిగా బొంతు శ్రీనివాసరావు ఏకగ్రీవం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 24: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా సమావేశం విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో కాకినాడ నగర అధ్యక్షుడిగా బొంతు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా నిర్ణయించారు అనంతరం శ్రీనివాసరావుని పలువురు అభినందించారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



మునుగోడు మార్చి 24 (నిజం న్యూస్): మునుగోడు మండలంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండలంలో 86 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ... ఈ నెల 30 వ తారీకు నుండి రాష్ట్రం లో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు రాబోతున్న పేదలందరికీ ప్రతి రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేందర్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్న రెడ్డి, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మాజీ సర్పంచులు జాల వెంకన్న యాదవ్, మిరియాల వెంకన్న, మాధగోని రాజేష్ గౌడ్, పాల్వాయి జితేందర్ రెడ్డి , తాటికొండ సైదులు, గోపగోని పాపయ్య ,నడింపల్లి యాదగిరి,ఆరేళ్ల సైదులు, సాగర్ల లింగస్వామి, పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య, నకరికంటి యాదయ్య, జక్కల శీను, దోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

# బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




బాపట్ల ( నిజం చెపుతాం)బాపట్ల పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి , బాపట్ల మహిళా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ ,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ , బాపట్ల టిడిపి మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ,మందపాటి ఆంధ్రేయ , కూచిపూడి ఝాన్సీ రాణి,బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు , సెక్రటరీ బత్తుల సురేష్ , కోశాధికారి బుర్ర ఆంజనేయులు , గోపి, వాసు, పసుమర్తి చైతన్య, జంగం దాసు , పసుమర్తి ఆనంద్ బాబు మరియు ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులుతదితరులుపాల్గొన్నారు.

# వినతులను సకాలంలో పరిష్కరించాలి...

**- కలెక్టర్ షాన్ మోహన్**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)మార్చి 24:ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 482 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో పి ఫోర్ సర్వే...




కాకినాడ జిల్లా కోరంగి గ్రామపంచాయతీ కోరంగి నిజం బ్యూరో( రామరాజు) మార్చి 24 :-గ్రామ పంచాయతీలలో పి 4 సర్వే ది 8-03-2025 నుండి ది 18-03-2025 వరకు సచివాలయ సిబ్బంది చేత నిర్వహించడం జరిగినది. సదరు పి 4 సర్వే సమాచారం యందు మార్పులు ఉన్న యడల గ్రామపంచాయతీ వద్ద సరి చేయుట గ్రామ ప్రజల అవగాహన నిమిత్తం ఈరోజు అనగా ది 24-03-2025 సోమవారం ఉదయం 11.00 గంటలకు కోరంగి గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శ్రీమతి పెయ్యల మంగేష్ వారి అధ్యక్షతన పి 4 సర్వే గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజెవిరమణ, యంపిటిసి రత్నకుమారి, వార్డు సభ్యులు సంగాడి శ్రీనివాస్,పెసింగి తాతాజీ వర్మ,బ్రేక్ కాటవేణి, కృష్ణ వేణి,కదలి శ్రీను, ఎక్స్ సర్పంచ్ బర్రె బుజ్జి, ప్రజాసంఘాలు నాయకులు టేకుమూడి ఈశ్వరరావు,వల్లు రాజబాబు, నాయకులు టేకుమూడి సత్యనారాయణ,పెయ్యాల శ్రీనివాస్,దాసరి వేణు,రేవు వాసు, నాగేశ్వరరావు చంటి,సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# అధికారులు ఉండరు- సిబ్బంది కనిపించరు...

**- పట్టించు కోని దేవాదాయ శాఖ అధికారులు**

**- అధికారులనే బెదిరిస్తున్న వైనం.**

మచిలీపట్నం,మార్చి24,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో దేవాదాయ ధర్మాదాయ శాఖ లో అధికారుల కొరత కాస్త తీవ్రంగానే ఉంది.ఉన్నవారికే అదనపు భాధ్యతలు తగిలిస్తున్నారు.తలనొప్పిగా ఉన్నాకూడా తప్పటం లేదు.దాని కారణంగా ఉన్న అధికారులే ఎక్కువసమయం ప్రధాన గుళ్లపై దృష్టి పెట్టలేక పోతున్నారు.ఇక మారుమూల ఉన్న దేవాలయాలపై శ్రద్ధ ఎక్కడ వుంటుంది.దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో ఇటువంటి పరిస్థితే నెలకొంది.దేవాదాయ శాఖ లో గతంలో కార్యనిర్వహణ అధికారులతో పాటు,మేనేజర్లు కూడా వుండేవారు. ఉన్న అధికారుల్లో కొందరికి కొన్ని గుడులు ,మేనేజర్లకు మరికొన్ని దేవాలయాల భాధ్యతలు అప్పగించే వారు.ఐతే మేనేజర్ లు పనిచేస్తున్న వారిలో కొందరికి పదోన్నతి లభించింది.శాఖా పరమైన పరీక్షలు వ్రాయటం వల్ల వారికి కార్యనిర్వహణాధికారి గా పదోన్నతి లభించింది.ప్రస్తుతం ఒకరు,ఇద్దరు తప్పితే మేనేజర్ లు గా ప్రస్తుతం లేరు. ఉన్న అధికారులకే పెద్ద సంఖ్యలో దేవాలయాలు కేటాయిస్తున్నారు.మచిలీపట్నంలో ఉన్న అధికారికి ,వున్నచోటు తో పాటు విజయవాడ,అవనిగడ్డ,గుడివాడ,కైకలూరు ,ఇలా దూర ప్రాంతాలలో ఉన్న దేవస్థానాల భాధ్యతకూడా అప్పగిస్తున్నారు.దీని కారణంగా ఏ ఒక్క అధికారి కూడా వారంలో పట్టుమని మూడు,నాలుగు రోజులు ఒకే దేవాలయాన్ని జాగ్రత్తగా చూసే పరిస్థితి లేకుండా పోయింది.దీనిని ఆసరాగా తీసుకొని కొందరు సిబ్బంది ఎవరిష్టం వచ్చినట్టు వారు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇందులో వాస్తవం లేక పోలేదు.గుడికి అధికారి వస్తె ఒక లాగ,రాక పోతే మరొకలాగ సిబ్బంది పనిచేస్తున్నారని భక్తులు విమర్శిస్తున్నారు.ఇందులో కొందరు దేవస్థానం సిబ్బందితో పాటు అర్చకులు సైతం ఉండటం విశేషం.పిల్లి గుడ్డిది అయితే అన్న సామెత లాగ ఉన్నతాధికారులు తనిఖీలు చేయక పోవటం వల్లనే ఈ సమస్యలు తలెత్తుతున్నాయని భక్తులు ఆరోపిస్తున్నారు.సిబ్బంది లో ఎవరైనా సరిగ్గా పనిచేయక పోతే మందలించటానికి సైతం భయపడే పరిస్థితి ప్రస్తుతం దేవాదాయ ధర్మాదాయ శాఖ లో వుందంటే ఎవరికైనా ఆశ్చర్యం కలిగించే అవకాశం ఉంది.ఎందుకంటే కొందరు సిబ్బందికి రాజకీయ నాయకులతో ఉన్న వ్యక్తిగత పరిచయాలే కారణం.పని సరిగ్గా చేయటం లేదన్న,ఆఫీసుకు సక్రమంగా రావటం లేదన్న విషయం పై క్రింద సిబ్బందిని దేవస్థానం అధికారి ఎవరైనా అడిగితే చాలు తమకు పరిచయమున్న రాజకీయ నాయకుడితో చెపుతాను అని బెదిరిస్తున్నారు.గతంలో ఇటువంటి సంఘటనలు మచిలీపట్నం జరిగాయి.ప్రస్తుతం జరుగుతున్నాయికూడా.రోజులు తరబడి ఆఫీసుకు రాకపోయినా నెలజీతం తీసుకున్న ఉద్యోగి కూడా వున్నాడు.ఇది ఒక నెలకే పరిమితం కాదు అలా కొన్ని నెలలు పాటు జరిగిందని ,దేవాదాయ ధర్మాదాయ శాఖ లోని ఉద్యోగులే చెవులు కొరుక్కుంటున్నారు.రాజకీయ అండదండలు ఉంటే చాలు తమ ఇష్టానుసారం వ్యవహరించవచ్చు అన్న భావన కొందరి దృష్టిలో పాతుకు పోవటం దురదృష్టకరం.పట్టణంలో ఒక పేరు గాంచిన దేవస్థానంలో ఉన్న ఒక ఉద్యోగి కి రాజకీయ నాయకులు తో ఉన్న సన్నిహిత సంబంధం కారణంగా సదరు దేవస్థానానికి అధికారిగా వచ్చే ఏ అధికారికైన తలనెప్పి తప్పటం లేదని దేవాదాయ శాఖ లో ఉన్న ఉద్యోగులు గుసగుస లాడుకుంటున్నారు.దేవస్థానంలో చేసే పనికన్న ,సదరు ఉద్యోగి రాజకీయ నాయకుడి దగ్గర ఉండే సమయమే ఎక్కువ అన్న విమర్శలు వున్నాయి.గట్టిగా అడిగే ధైర్యం అధికారులు చేయలేక పోతున్నారాన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.తనకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయన్న ధీమాతో సదరు ఉద్యోగి దేవస్థానానికి ఎప్పుడు వడితే అప్పుడు రాక పోకలు సాగిస్తున్నాడన్న అపవాదు వుంది.ప్రస్తుతం వున్న దేవస్థానం అధికారికుడా ఏమిచేయలేక పోతున్నాడని కొందరు భక్తులు బహిర్గతంగా నే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.అతనికి ఉన్న వెసులు బాటు,తమకు లేకపోవటంతో మిగతా సిబ్బంది బయటకు చెప్ప లేకపోయినా అంతర్గతంగా మాత్రం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారి కి ధైర్యం లేకపోవటంతో సదరు ఉద్యోగి ఆడింది ఆట పాడింది పాట అన్న చందాన సాగిపోతోందని భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# టిబి నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేద్దాం

**- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

కాకినాడ, మార్చ్ 24 (నిజం ప్రతినిధి): క్షయరహిత జిల్లాగా మార్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా కాకినాడ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో నిర్వహించిన అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జేడీ్పీ జంక్షన్ మీదుగా జ్యోతిబాపూలే విగ్రహం వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ టిబిని అంతం చేయగలం అన్న నినాదంతో ఈ నెల ఈ రోజు ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా టిబి వ్యాధిపై అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నమని చెప్పారు. 2025 నాటికి టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో పనిచేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. జిల్లాలో టిబి వ్యాధి నిర్మూలకు వివిధ చర్యలను చేపట్టామనన్నారు. క్షయ అన్నది అంటువ్యాధి అని, అనుమానిత లక్షణాలు ఉన్నవారు వెంటనే ఖల్లె పరీక్ష చేసుకొని వ్యాధిని నిర్ధారించుకోవాలని సూచించారు. రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, కఫంలో రక్తపు జీరలు, రాత్రిపూట చెమట పట్టడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసటగా ఉండటం,





మెడవద్ద వాపు తదితర లక్షణాలు ఉంటే టిబి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డిసెంబరు 7న ప్రారంభించిన 100 రోజుల టిబి కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, నిర్ధారణా కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని, టిబి వ్యాధి సోకేందుకు ఎక్కువగా అవకాశం ఉన్న 60 ఏళ్లు దాటిన వారిని గుర్తించి, వారికి బిసిజి టీకాలను వేయడం జరుగుతుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.నరసింహ నాయక్ మాట్లాడుతూ, టిబి రోగులు వ్యాధినుంచి వేగంగా బయటపడాలంటే వ్యక్తిగత కృషితోపాటు, సామాజికంగా నైతిక సహకారం కూడా అవసరం అన్నారు. వైద్యులు సూచించిన మేరకు మందులు వాడుతూ, తగిన జాగ్రత్తలను తీసుకొంటే ఆరు నెలల్లోనే టిబిని నయం చేయవచ్చునని చెప్పారు. టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం, ఇతర సహాయ సహకారాలను అందించేందుకు నిక్షయ మిత్రలు కృషి చేయాలని కోరారు. ఒక్కో వ్యాధిగ్రస్తుడికి నెలకు రూ.700 ఇవ్వడం ద్వారా నిక్షయ మిత్రలుగా మారవచ్చునని చెప్పారు. ఎన్పిఐ కార్యక్రమంలో భాగంగా క్షయ రోగులకు రూ.1000 చొప్పున ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. టిబి వ్యాధిని నయం చేసేందుకు అవసరమైన అన్ని రకాల మందులు, ఆధునిక పరికరాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా టీవీ కంట్రోల్ అధికారి డా.ఆర్.రమేష్, డా.ప్రభకర్ వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టికోసమే కూటమిప్రభుత్వం పీ-4 విధానానికి శ్రీకారం చుట్టింది : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- సంపాదనాపరులైన ధనికులు, విద్యావంతులు, పారిశ్రామికవేత్తలు పీ-4లో భాగస్వాములై పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి పరంగా చేయూత అందించాలి : పుల్లారావు**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:24ప్రభుత్వం ఉగాదినాడు ప్రారంభించబోయే పీ-4 విధానంతో పేదల జీవితాలు ఆర్థికంగా బాగుపడతాయని, అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టికోసమే చంద్రబాబు దేశంలో ఎక్కడా లేని నూతన విధానాన్ని రాష్ట్రంలో ప్రారంభించబోతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలోని 36, 37 వార్డుల్లో అధికారులు, కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన పీ-4 విధివిధానాలకు సంబంధించిన వార్డుసభల నిర్వహణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి అక్కడ జరుగుతున్న పీ-4 లబ్ధిదారుల కుటుంబాల ఎంపికను స్వయంగా పరిశీలించి, సభను ఉద్దేశించి మాట్లాడారు. పేదరికం లేని సమాజం కోసం చంద్రబాబు ఏవిధంగా తపనపడుతున్నారో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, మంచిమనసుంటే మార్గం ఉంటుందని ప్రత్తిపాటి



సూచించారు. పూర్ టూ రిచ్ విధానం అంటే పేదల్ని ధనికుల్ని చేయడమేనని, దానికోసం ఆర్థికంగా స్థితిమంతులైన వారు పేదవర్గాలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని పుల్లారావు కోరారు.ప్రతి కౌన్సిలర్ తమ తమ వార్డుల్లోని పేద కుటుంబాల పూర్తిసమాచారం సేకరించాలని, ఆ వివరాలను.. ఆయా కుటుంబాల స్థితిగతులను అదేవార్డుల్లో ఉండే ధనికులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక బాధ్యత ఉన్నవారికి తెలియచేసి, వారి సహాయసహకారాలు పేద కుటుంబాలకు అందేలా చూడాలని పుల్లారావు సూచించారు. గ్రామ, వార్డు స్థాయి నుంచే ఈ చేయూత ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరగాలన్నారు. సంపాదనాపరులైన



పారిశ్రామికవేత్తలు, విద్యావంతులు, ధనికులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీని బాధ్యతగా భావించి, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రత్తిపాటి కోరారు. సమర్థవంతమైన ప్రభుత్వం అధికారంలో ఉన్నందున రాష్ట్ర భవిష్యత్ గురించి ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, జనసేన ఇన్చార్జి తోట రాజా రమేష్, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కౌన్సిలర్ లు, మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఏపీడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఆవిష్కరించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి:24చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కి సంబంధించిన రాష్ట్ర డైరీని ఆదివారం నాడు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆయన నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం పని చేసే జర్నలిస్టుల పట్ల కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అంకితభావం తో వారి పట్ల సానుకూల దృక్పథం వహిస్తుందని పేర్కొన్నారు,ప్రతి ఒక్కరూ వృత్తి గౌరవం పెంచుకునే విధంగా పనిచేయాలని కోరారు నేడు జర్నలిజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవాలన్నారు. కొన్ని యాజమాన్యాల ధోరణులవల్ల మీడియా విశ్వసనీయత దెబ్బ తిన్నదని అన్నారు. సోషల్ మీడియా లేకపోతే ప్రజలకు అర్ధ సత్యాలు, అవాస్తవాలు మాత్రమే చేరి ఉండేవన్నారు. రానున్న రోజుల్లో సోషల్ మీడియా మరింత బలోపేతం అవుతుందని, అయితే అందులో తప్పు చేసేవారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించదని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ దరియవలి, కమిటీ సభ్యులు సుందర్ బాబు, కొచ్చర్ల చందు, రమేష్,మనోహర్,సాంబశివరావు, శివ కోటేశ్వరరావు ,రావిపాటి రాజా, ఎన్ శ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు

# గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి24 నిజం చెప్తా న్యూస్ అనపర్తి మండలం రామవరంలో మార్చి 30,31వ తేదీలలో పిరారామచంద్రపురం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దోర్లమ్మ అమ్మ వారి తీర్థ మహెూత్సవం నందర్భ%శీ%గా ఆహ్వాన పత్రికను, గోడ పత్రికను ఆవిష్కరణ చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిజెపి అనపర్తి మండల అధ్యక్షులు కర్రి బుల్లిరెడ్డి అనపర్తి మండలం ఎన్డీఏ నాయకులు, పిరారామచంద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు



కాకినాడ, మార్చి 24 (నిజం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఈ నెల 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న కంప్యూటర్ బేసిడ్ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు.ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లో డీఆర్వో వెంకటరావు.. ఏపీపీఎస్సీ అధికారులు, రెవెన్యూ, ప్రజా రవాణా, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో డా.ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్త్ సైన్స్ అసిస్టెంట్ లైబ్రేరియన్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, అనలిస్ట్ గ్రేడ్-2, ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీస్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగుల భర్తీకి సంబంధించి ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజులు పాటు జిల్లాలో నిర్వహించే కంప్యూటర్ బేసిక్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పరీక్షలకు నిర్వహణకు గాను జిల్లాలో కాకినాడ పట్టణంలోని ఎస్.అచ్చుతాపురం వద్దనున్న ఆయాన్ డిజిటల్ టెక్నాలజీ, కాకినాడ రూరల్ లోని సాఫ్ట్ టెక్నాలజీ, సూరంపాలెంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆన్ లైన్ లో జరిగే పరీక్షల నేపథ్యంలో ఈ మూడు పరీక్షా కేంద్రాల పరిధిలోని మండలాల్లో 144 సెక్షన్ కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మూడు రోజులు రెండు పూటలా ఉదయం, మధ్యాహ్నం జరిగే పరీక్షలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఎండ వేడి ఎక్కువగా ఉంటున్నందున వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన ఓఆర్ఎస్ ఇతర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్తు శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థుల సకాలంలో చేరుకునే విధంగా ప్రధాన అధికారులు తగినన్ని బస్సులు నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను ఉదయం పూట 08 గంటల నుంచి 8:45 వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 01:45 నిమిషాల వరకు అనుమతించడం జరుగుతుందన్నారు. ఉదయం పరీక్ష 09గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం పరీక్ష 02 గంటల నుంచి 05గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులతో పాటు ఎటువంటి ఎలక్ట్రానిక్, డిజిటల్ పరికరాలు, మొబైల్ ఫోన్లు అనుమతిచడం జరగదని డీఆర్వో స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు అవసరమైన తాగునీరు ఇతర సదుపాయాలు ..కల్పించేందుకు ఆయా పరీక్ష కేంద్రాల ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

# ఇకపై సినిమాలు ఆపేస్తారా? : పవన్ సమాధానం ఇదే!




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 24 :-అభిమానులతో సహా అందరిలోనూ ఉన్న సందేహం ఒకటే. ఏపీ ఉపముఖ్యమంత్రిగా ఎడతెగని బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు బ్యాలన్స్ ఉన్నవి కాకుండా కొత్త సినిమాలు చేస్తాడా లేదాని. హరిహర వీరమల్లు, ఓజిలు ఇంకొంచెం పెండింగ్ ఉన్నాయి. ఉస్తాద్ భగత్ సింగ్ ఉంటుందో లేదోననే అనుమానాలు మొదలయ్యాయి. సురేందర్ రెడ్డికి గతంలో ఓకే చేసిన ప్రాజెక్టు క్యాన్సిలనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో పవన్ స్వయంగా చెబితే తప్ప క్లారిటీ రాని పరిస్థితిలో ఎట్టకేలకు సమాధానం దొరికేసింది. తాజాగా ఒక తమిళ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ తన మనోగతాన్ని వివరించారు.డబ్బు అవసరం ఉన్నంత కాలం సినిమాలు ఆపనని, కాకపోతే పాలన వ్యవహారాలకు సంబంధించి ఎలాంటి రాజీ పడకుండానే రెండు బ్యాలన్స్ చేసేలా ప్లాన్ చేస్తానని వివరించారు. జనసేన నిర్వహణ, ప్రచారం, సహాయాలు, విరాళాలు, దత్తతలు ఇలా ఎన్నో కార్యక్రమాల కోసం పవన్ కు ఆర్థిక మద్దతు ఎప్పటికప్పుడు అవసరమవుతూనే ఉంటుంది. కానీ వినడానికి బాగానే ఉంది కానీ పవన్ అంత సులభంగా కొత్త కమిట్ మెంట్లు ఇచ్చే సీన్ కనిపించడం లేదు. మార్చి 29 రావాల్సిన వీరమల్లు వాయిదా పడింది డిప్యూటీ సిఎం బిజీ షెడ్యూల్స్ వల్లే కదా. మరి కొత్తవి ఒప్పుకుంటే వాటికి న్యాయం చేయాగలగాలి కదా.ఇక్కడో సానుకూలంశాన్ని గమనించుకోవచ్చు. కూటమి మొదటి ఏడాది కాబట్టి పవన్ అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ఒక్కసారి సిస్టం సెట్ అయ్యాక క్రమంగా సినిమాలు చేసుకోవచ్చు. తక్కువ డేట్లలో వేగంగా పూర్తయ్యేలా భీమ్లా నాయక్, వకీల్ సాబ్, బ్రో లాంటివి ఎంచుకుంటే ఉభయకుశలోపరిగా ఉంటుంది. అలా కాకూండా హరిహర వీరమల్లు, ఓజి లాంటి ప్యాన్ ఇండియా గ్రాండియర్స్ అంటేనే చిక్కొస్తుంది. ఎలాగూ త్రివిక్రమ్ సలహాలు సూచనలు ఉంటాయి కాబట్టి రెండు పడవల ప్రయాణం పవన్ కళ్యాణ్ కు కష్టమేమీ కాదు. చాలా గ్యాప్ తర్వాత మే 9 పవర్ స్టార్ దర్శనం కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.

# అవినీతి చేయనప్పుడు డబ్బులు ఎందుకు తిరిగిస్తున్నారు... రాయబారాలు ఎందుకు చేస్తున్నారు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:24 అవినీతిచేసిన మాజీమంత్రిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారా అని రాష్ట్రమంతా ఎదురుచూస్తోంది : ప్రత్తిపాటి. తనవద్దకే మనుషుల్ని పంపారని స్వయంగా ఎంపీ చెప్పలేదా? : ప్రత్తిపాటి చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి నిజాయితీపరుడైన ఎంపీపై కూడా నిందలు వేసే స్థాయికి వచ్చారు : ప్రత్తిపాటి అవినీతిమంత్రిగా చిలకలూరిపేట ప్రజల హృదయాల్లో ముద్ర వేయించుకున్న వ్యక్తి, ఈ రోజు తప్పుచేయలేదంటే ప్రజలు నమ్ముతారా? : ప్రత్తిపాటితప్పుచేయనప్పుడు, అవినీతికి పాల్పడనప్పుడు ఎందుకు ఉలికిపడుతున్నారో, వారి అవినీతిపై హైకోర్టుకు వెళ్లినవారికి డబ్బులు ఎందుకు వెనక్కు ఇచ్చారో, సొంతపార్టీవారే ఎందుకు హైకోర్టుకు వెళ్లారనే ఆలోచన కూడా లేకుండా మీడియా ముందుకొచ్చి ఏదేదో మాట్లాడితే సరిపోతుందా అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు . చిలకలూరిపేటలో తాగునీటి స్టోరేజ్ ట్యాంకును పరిశీలించి, రూ.40లక్షలతో కొనుగోలు చేసిన కొత్త మోటార్లను ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలపై స్పందించారు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి సోమేపల్లి సాంబయ్య 6 సార్లు, తాను 6 సార్లు పోటీచేశామని, ఎవరైనా ఎప్పుడైనా సరే, సొంతపార్టీ వారు మాపై హైకోర్టును ఆశ్రయించారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు.గతంలో చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించి అవినీతిమంత్రిగా ప్రజల హృదయాల్లో ముద్రపడిన వ్యక్తిపై రాష్ట్రంలో ఎవరిపై లేనన్ని ఆరోపణలు ఎందుకు వచ్చాయో వారే ఆలోచించుకోవాలన్నారు. అవినీతి ఆరోపణలు రాబట్టే సొంతపార్టీ వారే గతఎన్నికల్లో గుంటూరుకు పంపించారని, ఇక్కడి ప్రజలు మర్చిపోయారని మరలా తిరుగుటపా చేశారని పుల్లారావు తెలిపారు. నిజాయితీపరుడైన ఎంపీపై పిచ్చి ప్రేలాపనలు పేలితే సరిపోతుందా? చేయాల్సిందంతా చేసి, ఇప్పుడు మైకుల ముందు ఎంపీపై పిచ్చిప్రేలాపనలు పేలుతున్నారని, పూనకం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు నమ్మరని పుల్లారావు తేల్చిచెప్పారు. చేసిన తప్పులు కడుక్కోవడానికి జీవితం సరిపోదని, వారు చేసిన తప్పులపై ఇంకా సొంతపార్టీవారే తేల్చుకోవ డానికి క్యూలో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. వారిని, వారి కుటుంబాన్ని, సిబ్బందిని ఎవరినీ వదిలపెట్టడానికి సిద్ధంగా లేరన్నారు. గతంలో చంద్రబాబును ఉద్దేశించి మాట్లాడిన మాటలు ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. అధికార గర్వంతో చేసిన అరాచకాలు, దుర్మార్గాలకు ఇంకా సానుభూతి వస్తుందనుకుంటే కుదరదని, మాజీమంత్రిని ఎప్పుడెప్పుడు అరెస్ట్ చేస్తారా అని రాష్ట్రప్రజలంతా ఎదురుచూస్తున్నారని పుల్లారావు తేల్చిచెప్పారు.తప్పుచేయకుంటే, అవినీతి లేకుంటే డబ్బులు ఎందుకు తిరిగిస్తున్నారు? రాయబారాలు ఎందుకు చేస్తున్నారు : ప్రత్తిపాటిచిలకలూరిపేట నియోజకవర్గానికి సోషల్ మీడియా ముసుగులో అసభ్య ప్రచారానికి తెరలేపి, విష ప్రచార సంస్కృతి తీసుకొచ్చింది మీరు కాదా? చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు




ఇప్పటికీ మర్చిపోలేదు. వారు చేసిన అవినీతిని రూపాయితో సహా కక్కించేవరకు కూటమిప్రభుత్వం వదిలిపెట్టదని, ఐ-టీడీపీ కోఆర్డినేటర్ పిల్లికోటి వ్యవహారంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చంద్రబాబు ఏనాడో చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకుందామంటే కుదరదన్నారు. తప్పుచేయకపోతే, అవినీతికి పాల్పడకపోతే దోచిన డబ్బులు ఎందుకు వెనక్కు ఇస్తున్నారో, క్రషర్ వారితో రాయబారాలు ఎందుకు చేశారో చెప్పాలన్నారు. తనవద్దకే మనుషుల్ని పంపారని స్వయంగా ఎంపీ చెప్పలేదా అన్న ప్రత్తిపాటి, చేసిన తప్పులకు ఎంతటివారైనా మూల్యం చెల్లించుకోవాల్సిందేనని, చట్టప్రకారం శిక్ష అనుభవించాల్సిందేనని తేల్చిచెప్పారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు..






చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:24 ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 80 ఫిర్యాదులు అందాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని శ్రీ ఎస్పీ గారు సూచించారు నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన రెడ్డి మాసు దిలీప్ కుమార్ %యాశ% వెబ్ సైట్ నందు కెమెరా రోజువారి అద్దెకు ఇస్తానని పెట్టగా, సెప్టెంబర్ నెలలో కండ్రిక గ్రామమునకు చెందిన కసుకుర్తి సాగర్ బాబు అను అతను ఆన్లైన్ లో పరిచయమై మీ కెమెరాను నేను అద్దెకు ఇప్పిస్తాను, నేను సినిమాలకు స్క్రిప్ట్ లు రాస్తాను, నాకు జబర్దస్త్ ప్రోగ్రాం వారు కూడా తెలుసు నేను అందులో పని చేయు చున్నాను అని నమ్మబలికి మనం ఇద్దరం కలిసి యాడ్ ఏజెన్సీ పెడదాము అని నమ్మపలిగించి ఫిర్యాదు వద్ద నుండి 33,00,000/- రూపాయలు ఆన్లైన్ చేయించుకున్నట్లు, అంతట ఫిర్యాదు మోసపోయానని తెలుసుకొని పెద్ద మనుషులను తీసుకొని అతను వద్దకు వెళ్ళగా పెద్ద మనుషుల సమక్షంలో డబ్బులు తీసుకున్నానని నెలకు 50 వేల రూపాయల చొప్పున ఇస్తానని ఒప్పుకొని ఇప్పటివరకు ఒక్క పైసా ఇవ్వకుండా తిరిగి ఫిర్యాదు మీద ఎస్సీ ఎస్టీ కేసు పెడతానని బెదిరిస్తున్నందుకు గాను శ్రీ ఎస్పీ గారిని కలిసే అర్జీ ఇవ్వటం జరిగింది. ఫ్యామిలీ అపురం మండలం కారుమంచి గ్రామానికి చెందిన బహునాదం శేషమ్మ పెద్ద కుమారుడు అయిన వీరబ్రహ్మం ఫిర్యాదు వద్ద నుండి బంగారం తీసుకొని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు, బంగారం (నానుతాడు, తాళిబొట్లు, ఉంగరం, బాసికాలు, పట్టీలు) గురించి అడగగా ఆగి వచ్చి ఫిర్యాదిని ఇబ్బందికి గురి చేస్తున్నందుకు గాను శ్రీ ఎస్పీ గారిని కలిసి ఇవ్వడం జరిగింది. నరసరావుపేట మండలం అల్లూరి వారి పాలెం గ్రామానికి చెందిన బొడ్డపాటి వెంకటేశ్వరరావు నరసరావుపేట లోని ఒక చిన్న ఫైనాన్స్ కంపెనీ నందు నిరుద్యోగ పనిచేస్తున్నట్లు, %ఎణఖీజ% బ్యాంక్ నుండి క్రెడిట్ కార్డు వద్దు అన్న రోజు కాల్ చేస్తున్నట్లు, ది.21.01.2025 వ తేదీ ఒక అజ్ఞాత వ్యక్తి %ఎణఖీజ% బ్యాంకు క్రెడిట్ కార్డు నుండి కాల్ చేస్తున్నట్లు చెప్పగా ఆ కాల్ కట్ చేసినట్లు, తరువాత ఫిర్యాదు వాట్సాప్ కు ఒక లింక్ పెట్టగా తెలియక ఆ లింక్ నొక్కినట్లు, ఆ తర్వాత ఫిర్యాదు ఫోను ఆ అజ్ఞాత వ్యక్తి కంట్రోల్ లోకి తీసుకొని ఫిర్యాది బ్యాంకు ఆప్ ద్వారా నగదు లావాదేవీలు చేసినందుకు గాను సైబర్ క్రైమ్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేయవలసిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దాచేపల్లి మండలం ఇరుకపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి అంజలి వ్యవసాయ పనుల నిమిత్తం జంగిలి నరసింహారావు వద్ద నాలుగు లక్షల రూపాయల పురుగు మందులు అప్పు తీసుకున్నట్లు, అందులో మూడు లక్షల రూపాయలు చెల్లించి మిగిలిన లక్ష రూపాయలు జంగిలి నరసింహారావు పార్ట్నర్ అయిన జంగిలి వెంకటేశ్వర్లు కు ఇవ్వమనట్లు, అయితే ప్రస్తుతం జంగిలి నరసింహారావు 4 లక్షలకు వడ్డీ కట్టమని ఫిర్యాదు ని వేధిస్తూ మద్యం తాగి వచ్చి అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నందుకు గాను శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. వినుకొండ పట్టణమునకు చెందిన భీముని వెంకట్రావుకు 2019వ సంవత్సరంలో వాంకడావత్ వసంతరావు నాయక్ అను వ్యక్తి ఎంపీడీవో గా పరిచయం అయినట్లు, ప్రస్తుతం ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం నందు పనిచేస్తున్నట్లు నమ్మబలికి ఫిర్యాదు మరదలు కుమారుడైన చింత దానయ్య కు ఉద్యోగం ఇప్పిస్తామని దానికి గాను సుమారు 20,00,000/- రూపాయల వరకు ఖర్చు అవుతుందని, ఆ డబ్బులు కనుక తనకు ఇచ్చినట్లయితే పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నందు ఉద్యోగం వస్తుందని, ముందు డబ్బులు ఇస్తేనే నేను ప్రిన్సిపల్ సెక్రెటరీ దగ్గర నుండి కలెక్టర్ గారి దాకా డబ్బులు ఇచ్చుకుంటూ రావాలని ఆ తర్వాత ఉద్యోగం వస్తుందని 20,00,000/- రూపాయలు తీసుకున్నట్లు, ఇప్పటికి నాలుగు సంవత్సరాలు అయిననూ ఉద్యోగం ఇప్పించకుండా మరియు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసి డబ్బులు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నందుకుగాను తగిన న్యాయం చేయవలసిందిగా వచ్చి శ్రీ ఎస్పీ గారికి అర్జీ ఇవ్వటం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే వారి కొరకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినారు

# ఏసీబీ వలలో పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా): రూ. 20,000/- లంచం తీసుకుంటూ పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్ ఏసీబీ కి చిక్కారు. పిఠాపురం మండలం, దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజు నుండి రూ. 20,000 లంచం తీసుకుంటూ రూరల్ ఎస్సై ఎల్. గుణశేఖర్ మరియు అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఎసిబి అధికారులకు చిక్కారు. అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎసిబి సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేయగా లంచం తీసుకుంటూ రూరల్ ఎస్సై గుణశేఖర్ అధికారులకు పట్టుబడ్డారు. జరిగిన సంఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ పిఠాపురం స్టేషన్ కి చేరుకుని శాఖపరమైన విచారణ చేపట్టారు.



## కోటగుళ్ల ను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 24: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను ఇటలీకి చెందిన రాబర్టో ,మేఘా ఆధ్వర్యంలో ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం సోమవారం సందర్శించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇటలీ బృందం ఆలయ శిల్ప సంపదను తమ కెమెరాల్లో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకు న్నారు. హైదరాబాదులో నూతనంగా నిర్మించనున్న ఒక మండపానికి నమూనా కోసం కోటగుళ్ళని సందర్శించినట్లు ఇటలీ బృందం తెలిపారు.

## ప్రతి గ్రామ పంచాయితీలో ఒక్కటీ, మేజర్ గ్రామ పంచాయితీలలో 3 నుండి 5 చలి వేంద్రాలు ఏర్పాటు




**- జిల్లా పంచాయతీ అధికారి డేవిడ్ రాజ్.**

ఏటూరునాగారం(ములుగు) మార్చి24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో: రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్, ములుగు ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి గ్రామ పంచాయతీ లలో చలి వేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉ ండే ప్రదేశాలలో ఏర్పాటు చెయ్యడం జరిగిందని జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మండుతున్న ఎండల సమయంలో ప్రజలు తమ అవసరాలు నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు తాగు నీటికి ఇబ్బంది ఏర్పడకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, ఆదేశాల మేరకు మూగజీవుల కోసం, పక్షులు కోసం, కోతుల కోసం ప్రత్యేకంగా నీటి తోట్లు, ప్లాస్టిక్ టబ్స్ కలిపి మొత్తం 360 త్రాగు నీటి తోట్ల ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు.

## ప్రజావాణిలో చేసిన దరఖాస్తుల పై చర్యలు చేపట్టాలని మండల, జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 24: ప్రజావాణిలో ప్రజలు చేసిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ




చందుర్తి మార్చి 24(నిజం న్యూస్): చందుర్తి మాజీ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ చందుర్తి క్రికెట్ క్రీడాకారులకు జెర్సీ లు పంపిణీ చేశారు. అలాగే శ్రీనివాస్ మరియు మర్రి రమేష్ బ్యాట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ " క్రీడల పట్ల యువత మక్కువగా ఉండాలని కేవలం మొబైల్ ఫోన్లో గేమ్స్ ఆడడమే కాకుండా శారీరక దృఢత్వం కోసం ఏదేని ఒక క్రీడలో యువకులు రానించాలని, మత్తు పదార్థాలకు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిద్రావస్థలో మానుకోట కాంగ్రెస్...




- అధికారంలో ఉన్న కాంగ్రెస్ కంటే ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ ఏ మెరుగనిపిస్తుంది.
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మానుకోటలో మళ్లీ టీఆర్ఎస్ వచ్చే పరిస్థితిలో ఉందా?.
- కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు పట్టణంలో ఎక్కడ జరిగిన పట్టుమని 100 మంది కార్యకర్తలు, ముఖ్య నాయకులు కూడా హాజరు కాని పరిస్థితి.
- 10 సంవత్సరాలు మానుకోట ఎమ్మెల్యేగా పరిపాలన చేసిన మాజీ ఎమ్మెల్యే వస్తే వందలాదిమంది కార్యకర్తలు ఆయన వద్దకు వస్తా రు.
- మాజీ ఎమ్మెల్యే కాలంలో క్యాంప్ ఆఫీసు నుండే కార్యకలాపాలు నిర్వహించేవారు.
- ఆనాటి రోజులలో క్యాంప్ ఆఫీస్ కార్యకర్తలతో, కళకళలాడుతూ ఉండేది.
- ఈనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యే హయాంలో క్యాంప్ ఆఫీస్ లో కార్యకర్తలు, నాయకులు లేక వేలవేల పోతున్న క్యాంప్ ఆఫీస్.
- మాజీ ఎమ్మెల్యే పట్టణంలో ఏదైనా ప్రోగ్రాం పెడితే బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే తో వందల సంఖ్యలో పాల్గొని ఫాలోయింగ్ లో ఉంటున్నారు.

బిఇప్పటికిప్పుడు ఎమ్మెల్యే ఎలక్షన్స్ వస్తే మాజీ ఎమ్మెల్యే 50 వేల పై చిలుకు ఓట్లతో గెలుస్తా డని రాజకీయ పరిశీలన అంచనా!.

- కాంగ్రెస్ పార్టీలో ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే, కార్యకర్తలు, రెండవ శ్రేణి నాయకుల అభిప్రాయం ప్రకారం రాబోయే మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో పార్టీ పరాజయం తప్పదని గుసగుసలు వినిపిస్తున్నాయి.
- పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు శ్రమకు ఓర్చి పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే తమను చూసే నాధుడే లేడని పార్టీలోని కిందిస్థాయి కార్యకర్తలు, నాయకులు వా పోతున్నారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 23,( నిజం న్యూస్). మహబూబాబాద్ నియోజకవర్గ %శీ% లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరమునరలోపే కిందిస్థాయి కార్యకర్తల్లో, రెండవ శ్రేణి నాయకుల్లో నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో పార్టీ ఘోరంగా దెబ్బతినే పరిస్థితి ఉందని రాజకీయ పరిశీలకుల అంచనా. కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర పార్టీలు ఇచ్చే ఆదేశాలను పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో అమలు చేయించడంలో విఫలం చెందుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఉండకపోవడం వల్ల వివిధ పనులకు వచ్చే గ్రామీణ ప్రాంత, మండల ప్రాంతం కాంగ్రెస్ కార్యకర్తలు నిరుత్సాహంతో వేను తిరుగుతున్నారనీ కిందిస్థాయి కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. ఇప్పటివరకు మాకు ఎలాంటి పనులు కావడం లేదని, పార్టీకిఎంతో కష్టపడి పార్టీని గెలిపించుకుంటే తమకు ఎలాంటి పనులు కావడం లేదనీ తమ బాధలు వ్యక్తం చేస్తున్నారు. గత పది సంవత్సరాలు పరిపాలన సాగించిన మాజీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోనే నివాసం ఉంటూ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు అర్ధరాత్రి కూడా అందుబాటులో ఉండే వాడని కాంగ్రెస్ కార్యకర్తలు బాహటంగా చర్చించుకుంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎక్కువ శాతం ఉండకపోవడం వల్ల క్యాంప్ ఆఫీస్, కార్యకర్తలు, నాయకులు లేక వెలవెల పోతుందనే విమర్శలకు గురవుతుంది. ఇదే పరిస్థితి గనుక ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికలలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ దెబ్బతినే అవకాశాలు ఉ న్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు బాహటంగా చెప్పుకుంటున్నారు.ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యే ఎలక్షన్ల వస్తే మళ్లీ మాజీ ఎమ్మెల్యే 50 వేల పైచిలుకు ఓట్లతోటి గెలుస్తాడని కాంగ్రెస్ కార్యకర్తలే అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి పార్టీ కార్యాలయం లేకపోవడం వలన నియోజకవర్గాల నుండి వచ్చే కార్యకర్తలకు నాయకులకు కనీసం నిలువ నీడలేని పరిస్థితి ఉందని కొందరు కార్యకర్తలు తమ పేరు వెల్లడించవద్దని "నిజం" ప్రతినిధికి తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఇదే పరిస్థితి నెలకొంటే రాబోయే రోజుల్లో పార్టీ నియోజకవర్గంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితిలు ఉత్పన్నమవుతాయని కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలోని కార్యకలాపాలలో పాల్గొనడానికి మాజీ ఎమ్మెల్యే వస్తే ఆయనతో వందలాదిమంది పార్టీ కార్యకర్తలు ఇప్పటికీ వెన్నంటే నడుస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు రెండవ శ్రేణి నాయకులు, కొద్దిమంది కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తప్ప అది వందమందిలోపు, కార్యక్రమాలు చేసి చేతులు పిలుపుకుంటున్నారు. ఇదేంటయ్యా అని రెండవ శ్రేణి నాయకులను ప్రశ్నిస్తే మా కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ మొత్తంలో ఉంటుంది అందుకే ముఖ్య నాయకులు హాజరు కారు అని తమ బాధను వెళ్ళబుచ్చారు.

**మిగతాది రేపు.**

**పెనుగొండ రామారావు, సీనియర్ జర్నలిస్ట్, మహబూబాబాద్.**


## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలు తనిఖీ చేయాలి.**
**- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.**
**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24,( నిజం న్యూస్).సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. సిరోలు మండలం సీట్ల తండాకు చెందిన ఆంగోతు లచ్చు, వ్యవసాయ పెట్టుబడి సహాయం రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని దరఖాస్తు చేశారు. గార్ల మండలం పోచారం గ్రామానికి చెందిన మరికంటి రామయ్య, తాను ఆర్థికంగా చాలా నష్టపోయానని ప్రభుత్వపరంగా ఆదుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు. తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామానికి చెందిన బండారి వెంకటమల్లు, తన తండ్రి యొక్క ఆస్తినీ తన పేరు మీదికి మార్పిడి చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగూడ మండలం చింతగట్టు తండా, రైతు గూడెం గ్రామంకు చెందిన కుమార్ , నవీన్ తదితరులు కొత్తగూడ నుండి రైతుగూడెంకు రోడ్డు , చింతగట్టు తండా గ్రామాలకు వంతెన నిర్మాణము రోడ్డు సౌకర్యాలు కల్పించుటకు దరఖాస్తు చేసియున్నారు. నెల్లికుదురు మండలం, దుర్గ భవాని తండాకు చెందిన గుగులోతు నరేందర్, తన యొక్క వర్క్ బిల్లులను ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ (10) ,రెవెన్యూ విభాగంకు చెందినవి (27) డిఆర్డిఓ (5), డిపిఓ (3), ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం (84) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి డైట్ మెనూ, సానిటేషన్, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల యొక్క స్థితిగతులు వారికి అందిస్తున్న సౌకర్యాలు ఉత్తమ ఫలితాలు సాధించుటకు తీసుకుంటున్న చర్యలను తనిఖీ చేయాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య తగిన ఏర్పాట్లను సమకూర్చాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత కార్యాలయాలు, (సమాజం) కోసంప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.కలెక్టరేట్ లాబీలో డిఆర్డిఓ, మెప్మా మహిళా స్వయం సహాయక బృందాల చే ఏర్పాటుచేసిన స్టీల్ వాటర్ బాటిల్స్, జ్యూట్ బ్యాగులు , చేనేత వస్త్రాలు, జిల్లాలోని దుర్గాభవాని, మహిళ పొదుపు సంఘం, భవాని స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన వస్తువులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ఉ ద్యోగులగృహాలలోసాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ రహితంగా మార్చడం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, డి వి హెచ్ ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏ డి ఎస్ ఎల్ ఆర్ నరసింహమూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్ నాయక్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి డబ్ల్యు ఓ ధనమ్మ, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఏపీడిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పీడీ విజయ, తదితరులు పాల్గొన్నారు.

## సి టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ సందర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ , షి టీమ్స్ కార్యాలయం మహిళా పోలీస్ స్టేషన్ను సోమవారం సందర్శించి అక్కడి పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా మహిళా భద్రత, హక్కుల పరిరక్షణ, హింసావివరాలు, కేసుల ప్రగతి మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, "మహిళలపై జరిగే నేరాలను పూర్తిగా అరికట్టేందుకు సి, టీమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయిఅన్నారు.బాధితులకు తక్షణ సహాయం అందించి, న్యాయం కల్పించేందుకు నిరంతరం పని చేస్తుంది అన్నారు. మహిళా పోలీస్ స్టేషన్లను మరింత బలోపేతం చేసి, ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకోవాలి" అని తెలిపారు. సి టీమ్స్ పనితీరు సమీక్ష మహిళల భద్రత కోసం సి టీమ్స్ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై సమీక్షించారు.కాలేజీలు, కార్యాలయాలు, బస్టాండ్లు, పబ్లిక్ ప్లేసుల్లో మహిళల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, హారస్‌మెంట్‌పై ఆపరేషన్ల గురించి ఆర్ ఎస్ ఐ సునందా ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మహిళల భద్రతకు సంబంధించి హెల్ప్‌లైన్ నంబర్లు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు,మహిళా పోలీస్ స్టేషన్ సందర్శన ఎస్పి మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, నేర నివేదికలు, పెండింగ్ కేసులు, బాధితులకు అందిస్తున్న సహాయం, కౌన్సెలింగ్ సేవలు, స్టేషన్‌లో మహిళా సిబ్బంది సంఖ్య గురించి సమీక్షించారు. బాధిత మహిళలతో మాట్లాడి, వారికి పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి అందించాల్సిన సహాయంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఆదేశాలు, సూచనలుమహిళలకు అత్యవసర సేవలు వేగంగా అందించేందుకు 24/7 మానిటరింగ్ చేయాలి.మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్పందనా వ్యవస్థను మరింత మెరుగుపరచాలి, ఫోక్స్, గృహహింస, వేధింపుల కేసుల్లో



బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలి.మహిళలపై నేరాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, సీఐ సరవయ్య, ఎస్.ఐ దీపిక, సి టీమ్స్, ఆర్ ఎస్ ఐ సునందా, ఎస్.ఐ ఆనందం,సిబ్బంది పాల్గొన్నారు.

## చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నీటి సంరక్షణ పై చిత్రలేఖన పోటీలు



చందుర్తి మార్చ్ 24 (నిజం న్యూస్) ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ చందుర్తి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నీటి సంరక్షణ పై చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. 120 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ చిత్రలేఖన పోటీల నుండి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత మాట్లాడుతూ..... విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత గురించి వివరించారు. నీరే జీవకోటికి ప్రాణదారం కావున నీటిని పొదుపుగా వాడాలే తప్ప నీటిని వృధా చేయకూడదని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని అందరి విద్యార్థుల చేత నీటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత తో పాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గొల్లవాడ ప్రధానోపాధ్యాయులు గుర్రం బాలకిషన్, ఉపాధ్యాయులు రాచకొండ ప్రసాద్, కాపిల్ల నరేష్, మమత, స్వప్న, జ్యోతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్

### - హర్యానా, తెలంగాణ వంటలు, వేశాధారణ, డ్యాన్సులు




చందుర్తి మార్చి 24 (నిజం న్యూస్): చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ చేసి విద్యార్థులు హర్యానా, తెలంగాణకు చెందిన వివిధ రకాల ఆహార పదార్థాలను వైవిధ్యంగా తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు వివిద రకాల సాంప్రదాయ వంటకాలు గడక, అంబలి, రాగి జావ, బెల్లం బువ్వ, చక్కెర పొంగలి, బెల్లం ఉండలు, అరిసెలు, గారెలు, వెల్లిల్లు కారం, మసాలా రోటి, చోలియా, కిచిడి, పెరుగు అన్నం, చట్నీ, స్వయంగా తయారు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ .. విద్యార్థులకు తయారు చేసిన పదార్థాలలో ఉండే పోషక విలువలు వాటిని ఆహారంగా తీసుకుంటే మన శరీరానికి కలిగే పుష్టి గురించి వివరించారు. అనంతరం హర్యాన సంస్కృతిని ప్రతిబించే విదంగా వేషదారణలో నృత్యాలు చేశారు. ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



### - రోడ్డుప్రమాదాలపై అవగాహన కలిగించిన ఎమ్మెల్యే

తొర్రూరు మార్చ్ 24(నిజం చెప్పుతాం)సూర్యాపేట జిల్లాలోని బీబీగూడెం శివారులో నిన్న సాయంత్ర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొర్రూర్ మండలం కంఠయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ (34),ఆయన భార్య రేణుక (28),కుమార్తె రిషిత (8) ల మరణలతో గ్రామాన్ని విషాదంలో ముంచింది.ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అసెంబ్లీ సమావేశాల మధ్యలోనే నేరుగా కంఠయపాలెం గ్రామానికి చేరుకున్నారు.మృతుల పార్థివ దేహాలను సందర్శించి వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.....ఒకే కుటుంబం ఇలా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమైన విషయం.వారి మరణం పట్ల తనకు ఎంతో బాధ కలిగిందనీ వాపోయారు.ఈ కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఏమి భర్తీ చేయలేం అని పేర్కొన్నారు.వీరి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడతాం అని చెప్పారు.బాధిత కుటుంబానికి తన ప్రఘాఢసానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలిచి,గ్రామ ప్రజలకు రోడ్డుప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలన్న సూచనలు చేశారు.గ్రామస్థులు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ ఈ దుర్ఘటనకు బాధ్యత వహించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సంఘటన గ్రామం మొత్తాన్ని కలచివేసిన విషాద ఘటనగా మారింది.యశస్విని రెడ్డి ప్రత్యక్షంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించడంతో వారికి కొంత భరోసా లభించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు

ఏటూరునాగారం(ములుగు) మార్చి24 నిజం చెపుతాం న్యూస్ ములుగు బ్యూరో: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా ములుగు ప్రధానాస్పత్రి నుండి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు జిల్లా ప్రధాన ఆస్పత్రి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం, క్షయ వ్యాధి అంతంబి మన అందరి పంతం, క్షయరోగాన్ని ద్వేషించుబి రోగిని కాదు, క్షయ వ్యాధిని క్షమించడం తథ్యం క్షయరోగిని బ్రతికించడంబి మన ధర్మం, క్షయ వ్యాధి వ్యక్తిగత సమస్య కాదని, అది సామాజిక సమస్య అని, క్షయ వ్యాధికి సమగ్రమైన చికిత్స డాట్స్ అని లేనిచో అది ముదిరిన వ్యక్తికి పరాకాష్ట అని, నినాదాలతో ర్యాలీ ద్వారా ప్రజలను వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. అటు తరువాత ములుగు ప్రధాన ఆస్పత్రి మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన మీటింగ్ ను ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, ప్రజలను చైతన్యవంతులను చేసేందుకే ఈ ర్యాలీ ఉద్దేశమని, గ్రామస్థాయిలో ప్రజలకు క్షయ వ్యాధి వ్యాప్తి, వ్యాధి నిర్ధారణ ,వ్యాధికి చికిత్స పట్ల అవగాహన కల్పించాలని, గ్రామాలలో గ్రామసభలు, విలేజ్ న్యూట్రిషన్ డే కమిటీ మీటింగ్లో ,శానిటేషన్ కమిటీ మీటింగ్లో ,విలేజ్ జాస్ మీటింగులు లలో మొదలు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించి, అటు తరువాతనే సభలను నిర్వహిస్తే గ్రామ ప్రజలకు టిబి వ్యాధి పట్ల అవగాహన ఏర్పడుతుందని వివరించారు. అప్పుడే" అవునుబి క్షయ యవ్యాధి అంతం చేయవచ్చు, కట్టుబడి పెట్టుబడి అందించండి" అనే ఈ సంవత్సరం తీమును ముసు సాకారం చేయవచ్చునని తెలిపారు . క్షయ వ్యాధి కలిగిన వ్యక్తి ఒక సంవత్సరానికి 10 మందికి క్షయ వ్యాధినీ వ్యాప్తి చేయగలడని, గాలి ద్వారా వ్యాపిస్తుందని, జ్వరము ,చాతి నొప్పితో కూడిన దగ్గు, తేమడ లో రక్తం పడటం, బరువు






తగ్గడం, మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఉచితంగా తెమడ పరీక్షలు, మందులను పొందవచ్చునని తెలిపారు. తొందరగా వ్యాధి నిర్ధారణ మరియు చికిత్సను అందజేసినట్లయితే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునని , డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్. గోపాలరావు తెలిపారు. క్షయ వ్యాధి ఉన్న రోగి దగ్గినప్పుడు రుమాళ్లను గాని, చేతిని గాని అడ్డంగా పెట్టుకోవాలని, ప్రోగ తాగడం ,ఆల్కహాలను సేవించడం లాంటివి కి దూరంగా ఉండాలని తెలిపారు. తర్వాత ములుగు డిస్టిక్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ .జగదీష్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ములుగు ప్రధాన ఆస్పత్రి డాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని, అప్పుడే ఈ జిల్లాలో క్షయ వ్యాధిని అరికట్టవచ్చునని తెలిపారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షకులు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు జిల్లా ప్రధాన ఆస్పత్రి నిపుణులు టీం వర్క్ స్ఫూర్తితో పని చేయాలని ,అప్పుడే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చునని తెలుపుతూ, క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తి వివరాలను , నిక్షయ్ పోర్టల్ నమోదు చేయాలని, అప్పుడే వారికి పోషకాహార నిమిత్తము వెయ్యి రూపాయలను ప్రభుత్వముచే అందజేయబడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన ఆస్పత్రి ఛాతి వైద్య నిపుణురాలు డాక్టర్. రాధిక, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. అనిల్, జనరల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ .ఎం శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ .ప్రేమ్ సింగ్, రాయినిగూడెం డాక్టర్ ప్రసాద్ ,డెమో సంపత్ ,అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, సామాజిక హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ప్రోగ్రాం సూపర్వైజర్స్ సురేష్ బాబు, వెంకట్ రెడ్డి, క్షయ వ్యాధి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరి సమ్మయ్య, రాజు, రమేష్, చంద్రమౌళి సూపర్వైజర్స్ దేవేందర్ ,నిర్మల మేరీ, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కార్యకర్తలు మరియు వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెబుతాం) మార్చి 24: ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించగలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గితే వారి నుంచి బ్యాక్టీరియా మరొకరికి సోకుతుందని, తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిన



సమయంలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అంటువ్యాధి కావడంతో ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ బారిన పడే ప్రమాదం ఉందని, పూర్వీకుల నుంచి సోకే వ్యాధి కాదని, కేవలం దగ్గు ద్వారా వ్యాపించే ప్రాణాంతకరమైన వ్యాధి క్షయ అని, ఇది గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకుతుందని, అక్కడి నుంచి మెదడు, కిడ్నీ ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దానికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. క్షయకు గురిచేసే వైరస్ ఊపిరితిత్తుల్లో నివసిస్తుంది కాబట్టి పోషకాహార లోపంతో బాధపడే వారికి, వెంటిలేషన్ సరిగా లేని ఇళ్లలో ఉండే వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, మధుమేహం హెచ్ఐవి బాధితులకు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన వారిలో ఎడతెరిపిలేని దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడటం, సాయంత్రం వేళ జ్వరం రావడం, నీరసంగా ఉండటం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, ఆయాసం అధికంగా ఉండడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మైక్రోస్కోపీ ఆర్ పిసిఆర్, సి బి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. క్షయ పై అందరికీ అవగాహన ఉండాలని, అప్పుడే నియంత్రణ సాధ్యమవుతుందని, మధుమేహ బాధితులు వృద్ధులు, పొగ తాగే అలవాటు ఉన్నవాళ్లు, గుట్కా, పాన్ తినేవారు, ఈ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నప్పుడు వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి పిహెచ్సిలో ఈ పరీక్షలు చేసి అన్ని రకాల మందులు ఇస్తారని, క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి అవగాహన స్టాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నిధులు తప్ప కాంగ్రెస్ కరకట్ట కు ఒక రూపాయి ఇవ్వలేదు

### - బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ విమర్శ

భద్రాచలం మార్చి 24 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంపట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో పాత్రికేయులతో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లిరాంప్రసాద్.మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కొలిపోయారని గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగుల జండా కలర్లు వేసి మా ప్రభుత్వంలో ఇచ్చాము మేము కట్టాం అని గొప్పలు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారుగత ప్రభుత్వంలో భద్రాచలం పట్టణ ప్రజలకు డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించి నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం అని దాన్ని కూడా ప్రారంభించి మేమే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని 15 నెలల కాలంలో కాంగ్రెస్ భద్రాచలం పట్టణాభివృద్ధికి శాశ్వత పరిష్కారం ఏమి చూపిందని రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు.నియోజవర్గ ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయని దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో వంతెన కూలిపోయి ఇప్పటికి ఏడుగురు మరణించారని వెంకటాపురం మండలంలో ఇసుక లారీల లోడు తట్టుకోలేక మరో వంతెన కూలిపోయిందని కనీసం నూతనంగా వంతెనలు నిర్మాణానికి అధికార ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవడం లేదని డైవర్షన్ రోడ్లు వేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.కెసిఆర్ ప్రభుత్వంలో 38 కోట్ల రూపాయలతో కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే పనులు మధ్యలోనే ఆగిపోయాయని కనీసం ఒక రూపాయి కూడా అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట మీద ఖర్చు చేయలేదని అన్నారు. కేవలం గత ప్రభుత్వం నిర్మించిన భవనాలు గత ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని. అంతేగాని ఈ ప్రచార ఆర్భాటాలు తగ్గించి ప్రజలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,



మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల పార్టీ సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,దుమ్ముగూడెం మండల నాయకులు బోల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, కొత్త మల్లేష్, భక్తుల నరసింహులు, అంబటి కర్ర కృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, మొరాల డానియల్ ప్రదీప్,ఖాదర్, కొలిపాక శివ,మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## రోడ్లపైకి మురుగునీరు చేరుతుంది.. సైడ్ డ్రెయిన్ నిర్మించండి

### - జగదీష్ కాలనీ (ఎల్బీజీ నగర్ ) నందు స్థానిక సమస్యలపై సిపిఎం సర్వే

భద్రాచలం మార్చి 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జగదీష్ కాలనీ శివారు ఎల్బీజీ నగర్ గుట్టపై గల ప్రాంతంలో డ్రైనేజీ నిర్మించకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి వచ్చి తీవ్ర దుర్వాసన వస్తుందని చుట్టుపక్కల ప్రజలు పిల్లలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. భద్రాచలం పట్టణం 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో జగదీష్ కాలనీ శివారు ప్రాంతంలో సిపిఎం బృందం స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ప్రజలు పలు రకాల సమస్యలు సర్వే బృందం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎల్బీజీ నగర్ శివారు లైన్ లో మిషన్ భగీరథ పైపులు వేయకపోవడం తో మంచినీరు అందడం లేదని వాపోయారు. వీధిలైట్లు వేయటం లేదని అన్నారు. రేషన్ కార్డులు పింఛన్లు ఇంటి పన్నులు తదితర సమస్యలు సర్వే బృందం దృష్టికి వారు తీసుకువచ్చారు. సిపిఎం సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రజల మద్దతుతో కృషి చేస్తామని పార్టీ పట్టణ



కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వార్డు కన్వీనర్ డి సీతాలక్ష్మి శాఖ కార్యదర్శి డి రామకృష్ణ, కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈజీ మని కి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు కరకగూడెం ఎస్ఐ రాజేందర్.




కరకగూడెం మార్చి 24 ( నిజం న్యూస్ ):యువత ఈజీ డబ్బులకు అలవాటు పడి బెట్టింగ్ లకు మొగ్గచూపకుడదని,బెట్టింగ్ యాప్ లతో జాగ్రత్తగా ఉండాలని కరకగూడెం ఎస్ఐ %ూ%.రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన యువతను,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఐపియల్ క్రికెట్ వెల విపరీతంగా డబ్బులు చేతులు మారుతున్నాయి ఎవ్వరూ ఒక్కరు బెట్టింగ్ లో డబ్బులు గెలుచుకున్నారు అనే వెర్రితనంతో మీరు అ వలలో చిక్కుకోకండి అని అయన అన్నారు. అలాగె బెట్టింగ్ యాప్స్,ఆన్లైన్ బెట్టింగ్ అడి ఎంతోమంది యువత ప్రణాలు పోగోట్టుకోవడం మనం చూస్తునే ఉన్నాం ఇటువంటి సంఘటనలు మన మండల పరిధిలో జరగకుండా చూడవలసిన భాద్యత మన అందిరిపై ఉందని ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పై ఎక్కువగా ఉందని పిల్లల అవసరాలకు మించి డబ్బులు ఇవ్వకుడాదని అయన తెలిపారు.ఈ బెట్టింగ్ మహమ్మారి వలలో చిక్కుకోని ఎన్నో కుటుంబాలు రొడ్డున్న పడ్డాయని అయన గుర్తుచేశారు.

# సంత వేలం పాటలో.. బినామీలకు చోటు ఇవ్వద్దు

## - జీసీస్ రాష్ట్ర అధ్యక్షులు పాయం..



చర్ల మార్చి 24 (నిజం న్యూస్ ) వారపు సంత వేలం పాటలో గిరిజన ముసుగులో పాల్గొనే బినామీ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వారికి సూటు ఇవ్వద్దని జిసిస్ రాష్ట్ర అధ్యక్షులు పాయం న త్య నా రా య ణ అధికారులను డిమాండ్ చేశారు ఈ సందర్భంగాసోమవారం ఎంపీడీవో ఆఫీసులో చర్ల పంచాయతీ కార్యదర్శి తోకల సురేష్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబహిరంగ సంత వేలం పాట నిర్వహించుటకు సంబంధిత అధికారులు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని సంత వేలంపాట షెడ్యూల్ ఏరియా పీసా చట్టం ప్రకారంగా నిర్వర్తించి ఆదివాసి నిరుద్యోగులకు అవకాశం కల్పించి ఉపాధి పొందే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు ప్రతి సంవత్సరం పాట సమయంలో అమాయక గిరిజనులను పట్టుకొని వారి ద్వారా గిరిజనుల తరుపున డీడీలు కట్టించి పాటలో పాల్గొని బినామీలు చలామణీ అవుతున్నారని అలాంటి వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈసారి బినామీలు సంతలో ప్రవేశిస్తే ఆదివాసులు తిరగబడి వారిని కట్టడి చేయడం జరుగుతుందన్నారు అధికారులు కూడా ఏజెన్సీ చట్టబద్ధత ప్రకారంగా సంత వేలంపాట నిర్వర్తించి ఆదివాసులు ఉపాధి పొందే విధంగా పాటను నిర్వర్తించి వాళ్ళకి న్యాయం చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో పూనెం వరప్రసాద్ జీసీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్పా ప్రకాష్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర నాయకులు శరమ్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు

# 11 పాఠశాలలకు వంట పాత్రలు అందజేసిన మండల విద్యాశాఖ అధికారి టి.రమ



భద్రాచలం మార్చి 24 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పీఎం పోషన్, ఆక లిమిటెడ్ కార్పొరేషన్, ప్రభుత్వ రంగ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో భద్రాచలం మండలానికి 11 పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో వంట పాత్రలు మండల విద్యాశాఖ అధికారి టి.రమ సోమవారం ఉదయం మండలం వనరుల కేంద్రం భద్రాచలం నందు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు వంట ఏజెన్సీ వారిని పిలిపించి అందజేయడం జరిగింది. ఈ వంట పాత్ర వివరాలు స్టాక్ రిజిస్టర్ నందు నమోదు చేసుకొని వినియోగించవలసిందిగా మండల విద్యాశాఖ అధికారి సూచించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎం.డి.ఎంఏజెన్సీ వారు, సి.ఆర్.పి.లు మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యత చాటిన ఇండస్ట్రియల్ యూనియన్

## - మరణించిన కట్టల మేస్త్రి ఆకుల బాలరాజు కుటుంబానికి 39 వేలు ఆర్థిక సాయం

భద్రాచలం మార్చి 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి ఇండస్ట్రియల్ యూనియన్ భద్రాచలం:ఆకుల బాలరాజు ఇండస్ట్రీలు ఏరియాలో 30 సంవత్సరాలుగా కమాన్ కట్టలు మేస్త్రిగా పనిచేస్తున్నారు కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు వారి మరణానికి చింతిస్తూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయదమైనది వాళ్ల అబ్బాయి ఆకుల ఆదినారాయణ కు సోమవారం ఇండస్ట్రియల్ యూనియన్ తరఫున 39000/ 39వేల రూపాయలు ఇండస్ట్రియల్ ఏరియా చైర్మన్ వాతాడి దుర్గారావు,చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఏరియా యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# జమాలమహానాడు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

భద్రాచలం మార్చి 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ఎర్రమళ్ళ.రాములు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు నాలుగు అంశాలపై నిరసన కార్యక్రమం నిర్వహించి తదనంతరం క్రింది నాలుగు డిమాండ్లతో జిల్లా కలెక్టర్ కి మెమొరండం ఇవ్వడం జరిగింది.1.తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టం చేసినందుకు వ్యతిరేకంగా.2. ఏకసభ్య కమిషన్ చెప్పినట్టు క్రిమిలేయర్ విధానాన్ని కూడా చట్టం చేయాలి.3. కొత్తగూడెం నియోజకవర్గం లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని వచ్చే నెల మహనీయుల జయంతులు ఉన్న కారణంగా ఆ భవనాన్ని మనుగడ లోకి తీసుకువచ్చి మరమ్మతులు మరియు పెయింటింగ్ వేయించాలని.4. ఇళ్ల స్థలాల కొరకు కొత్తగూడెంలో నీ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విలేకరుల న్యాయమైన సమస్యపై పరిష్కారం చూపించాలి. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ తెలంగాణలో పర్యటించిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ ఎస్సీ వర్గీకరణతో పాటు క్రిమినర్ విధానాన్ని కూడా చేయాలని సూచించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎస్సీ వర్గీకరణ చేసి క్రిమిలేయర్ విధానాన్ని ఎందుకు ఆపినట్టు ఆ లోగుట్టు ఏంటో తెలియజెప్పాలని ఎస్సీ వర్గీకరణ చేయడం వలన పేద మాల సామాజిక వర్గానికి నష్టం జరుగుతుందని పేదలు ఎటైనా పోనీ ధనిక వర్గానికి చెందినటువంటి మాల ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని క్రిమిలేయర్ విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో లోపాయికార ఒప్పందం ప్రకారం చట్టం చేయలేదని దీనికంతటికి కారణం మాల ఎమ్మెల్యేలు ఎంపీ లేనని తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తానన్నప్పుడు కనీసం రాజీనామాలు చేస్తామని బెదిరింపు కూడా బెదిరించలేని చాతగాని చవట దద్దమ్మలు మాల ఎమ్మెల్యేలు ఎంపీలు అని తీవ్రంగా విమర్శించారు. ఈ చేతగాని కొజ్జా మాల ఎంపీ, ఎమ్మెల్యేల తో మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కొట్లాడి ఎస్సీ వర్గీకరణ చేశారని గొప్పలు చెప్తూ ప్రభుత్వాలు పద్మశ్రీ అవార్డులు కూడా ఇచ్చాయి. అదే మందకృష్ణ మాదిగ కి సవాల్ విసురుతున్నాం చాతనైతే క్రిమిలేయర్ విధానాన్ని కూడా చట్టం చేయించి ఇవ్వాలని పోరాటం చేయాలి ఒకవేళ క్రిమిలేయర్ విధానం చట్టం అయితే గనక మందకృష్ణ మాదిగ కు భారతరత్న ఇచ్చేవరకు మాలలందరం ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఆర్థిక బలం అధికార బలం ఉపయోగించి ఎస్సీ వర్గీకరణ కొరకు సుప్రీంకోర్టులో కొట్లాడి ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేశానని మురిసిపోతున్నాడు. మేము డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులం మేము రోడ్లమీద పడి కొట్లాడం పిరికిపందల్లాగా అమరులం కాము మాకు ఆయన ఇచ్చిన రెండు ఆయుధాలు ఉన్నాయి ఒకటి పెన్ను, రెండవది ఓటు, పెన్ను పేపర్ ద్వారా సుప్రీంకోర్టులను ఆశ్రయిస్తాం . ఓటు ద్వారా




వచ్చే ఎన్నికలలో మాలలకు వ్యతిరేకంగా పనిచేసిన పార్టీలకు తగిన బుద్ధి చెబుతాం అని హెచ్చరించినారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు క్రిమిలేయర్ ని కూడా అమలు చేయాలి లేదంటే రెండిటిని విరమించాలి అని మాల ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసినారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజకవర్గం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాన్ని మనుగడలోనికి తీసుకురావాలని చెప్పి మరమ్మతులు పెయింటింగ్ చేయించాలని రెండు సంవత్సరాల నుండి చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని వచ్చే నెల మహనీయుల జయంతులు ఉన్న కారణంగా ఇప్పటికైనా చేయాలని డిమాండ్ చేసినారు. మరొక అంశం ఇళ్ల స్థలాల కొరకు కొత్తగూడెంలో విలేకరులు చేస్తున్న న్యాయపోరాటాన్ని త్వరితగతిన పరిష్కరించాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష కూర్చుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి.పాల్ రాజ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దామళ్ల సత్యనారాయణ సీనియర్ నాయకులు నవతన్ జిల్లా అధ్యక్షులు కొప్పుల. రామారావు, సీనియర్ నాయకులు తుమ్మల. కిరణ్, రాయి. రాజా, చల్లా.పుల్లయ్య, ప్రభాకర్ రామారావు ,కొట్టే.అనిల్ కుమార్, గంధం. కల్పన, స్వర్ణలత, భాగ్య, లీల, దేవా, ప్రేమ్, పి.ఎన్.మూర్తి, ఈశ్వరయ్య, తాడి. శ్రీకాంత్, ప్రణీత్, గుణ, అభిషేక్, కార్తీక్, ధీరజ్, సంతోష్,సాయి, ప్రవీణ్, బాలకృష్ణ, వంశీకృష్ణ, పవన్ కళ్యాణ్,ప్రభాస్,వేణు, క్రాంతి తదితర మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా యువజన విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి

## - అశ్వారావుపేట ఎస్సై యాయాతి రాజు

అశ్వారావుపేట,మార్చి–24,(నిజం చెప్పడం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ యయాతి రాజు మాట్లాడుతూ,బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి.కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి.జాగ్రత్త ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం.చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి జాగ్రత్త.పెద్దలకు సూచన.ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి.లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది.మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి.ఐపీఎల్



క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఐపీల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఆయన అన్నారు.

# శేరిలింగంపల్లి జనసేన తరపున చందానగర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

శేరిలింగంపల్లి, మార్చ్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి ప్రోగ్రాంలో భాగంగా 22వ రోజు చందానగర్ డివిజన్‌లోని శుభోదయం కాలనీని జనసేన నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా, చందానగర్ డివిజన్‌లోని శుభోదయం కాలనీలో పార్క్ అన్యాక్రాంతమవుతున్న పరిస్థితిని పరిశీలించారు. పార్క్ సమస్యలు. పార్క్ గోడ కూలగొట్టి ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా కబ్జా చేయడం. పార్క్ మొత్తం ప్రైవేట్ వ్యక్తుల కన్స్ట్రక్షన్ మెటీరియల్‌తో నిండిపోవడం. పార్కును ఉపయోగించకుండా నిరోధించి, నెమ్మదిగా ప్రైవేట్ ఆక్రమణకు గురి చేయడం. పార్కులో మందుబాటిళ్లు, చెత్తాచెదారంతో అసహ్యకరంగా మారిపోవడం. ఈ పరిస్థితిని బట్టి పార్క్ ప్రజలకు వినియోగం లేకుండా పూర్తిగా నిరుపయోగంగా మారింది. ఈ విషయంలో చందానగర్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి, సమస్య పరిష్కారం కోసం వినతిపత్రాన్ని అందజేశారు. జనసేన పార్టీ డిమాండ్లు, అక్రమంగా నిర్మించిన కట్టడాలను తక్షణమే తొలగించాలి. పార్కును శుభ్రం చేసి, చెత్తాచెదారిని తొలగించాలి. జీహెచ్ఎంసి భారీ గోడను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ వ్యక్తులు కట్టిన ఇల్లీగల్ కన్స్ట్రక్షన్‌ను తొలగించాలి. పార్కును తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలి. ఈ సమస్యను హైదరాబాద్ కమిషనర్ రంగనాథ్ సార్ దృష్టికి తీసుకెళ్లాలని జనసేన పార్టీ అభ్యర్థిస్తోంది. శేరిలింగంపల్లి పార్కులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేర్లింగంపల్లి నాయకులు పులిసి శ్రీనివాసరావు శేషవరపు నిరంజన్ కుమార్ చవిడిశెట్టి శ్రీనివాసరావు ప్రదీప్ సరోజ్ వెన్నెల సాయి కృష్ణారావు వేముల వీరభద్ర మరియు జనసైనికులు కాలనీవాసులు పాల్గొన్నారు.




# ఫార్చ్యూన్ హెూండా బిగ్ వింగ్ స్పోర్ట్స్ బైకుల షోరూమ్ ఓపెనింగ్

## - 350 సీసీ నుంచి 1500 సీసీ వరకు బైక్‌లు అందుబాటులో...

గండిపేట్, మార్చి 24 (నిజం చెపుతాం): హైదరాబాద్ సిటీ ప్రజలకు మరో స్పోర్ట్స్ బైక్స్ షోరూమ్, సర్వీసింగ్ సెంటర్ అందుబాటులోకి వచ్చింది. అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 71 వద్ద సోమవారం ఫార్చ్యూన్ హెూండా బిగ్ వింగ్ స్పోర్ట్స్ బైక్స్ షోరూమ్ కమ్ సర్వీసింగ్ సెంటర్ ఘనంగా ప్రారంభించబడింది. హెూండా కంపెనీ డీలర్ డెవలప్‌మెంట్ మేనేజర్ మోహిత్ దిమాన్, మేనేజర్ దేవర్ల దత్తా ఎగ్జిక్యూటివ్ రాజేత్ మహాజన్, లు బిగ్ వింగ్ షోరూమ్, సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కస్టమర్లకు స్పోర్ట్స్ బైక్ లను డెలివరీ చేశారు. అనంతరం ఫార్చ్యూన్ హెూండా డైరెక్టర్లు నీరవ్ మోదీ, అశీశ్ మోదీ, సీఈవో పీటర్ పాల్ సీఎఫ్ఓ రవి ప్రకాష్ లు మీడియా సమావేశంలో తమ స్పోర్ట్స్ బైక్ ల విశిష్టతలు, షోరూమ్, సర్వీసింగ్ సెంటర్ విశేషాల గురించి వివరించారు. తమ షోరూమ్ లో వివిధ రకాల మోడల్స్, కలర్స్ ల్లో 350 సీసీ నుంచి 1500 సీసీ వరకు స్పోర్ట్స్ బైక్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ ఫార్చ్యూన్ గ్రూప్ మొదటిసారిగా 2001 లో హెచ్ఎమ్ఎస్ఐ ( హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ) డీలర్ షిప్ తీసుకున్నదని, ప్రస్తుతం 56వ డీలర్ షిప్ అని తెలిపారు. హైదరాబాద్ సిటీలో ఇది మూడవ బిగ్ వింగ్ షోరూమ్ ప్రస్తుతం అత్తాపూర్ లో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ రోజు






ఫార్చ్యూన్ గ్రూప్ ద్వారా తెలంగాణ , కేరళ రెండు రాష్ట్రాలను కలిపి 60 కొత్త షోరూమ్ లను ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో హెచ్ఎమ్ఎస్ఐ, టోయాటా, మహీంద్రా, ఫోర్డ్ తదితర కంపెనీల వాహన శ్రేణులు ఉన్నాయన్నారు. ఫార్చ్యూన్ హెూండా హెచ్ఆర్ హెడ్ అనురాధ మథుర్, సేల్స్ మేనేజర్ మోహిజ్, సర్వీస్ మేనేజర్ జగదీష్, పీఆర్‌వో నరేష్ వలిశెట్టి పాల్గొన్నారు.

# ఇఫ్తార్ కార్యక్రమంలో ..

అంబర్పేట్: మార్చ్24( నిజం చెపుతాం )ముఖ్య అతిథులుగా పాల్గొన్న లిఅంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లి మరియు లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ లి అంబర్ పెట్ సెక్టర్ సిఐ అశోక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులంతా రోజా ఉండడం వారికి తోచిన విధంగా పేద ప్రజలకు సహాయం చేయడం, కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదరులంతా ప్రతి పండుగను ఆహ్లాదకరమైన వాతావరణములో సంతోషంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,స్థానిక బస్తీ ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, అఫ్రోజ్ పటేల్, అమీర్,మోసిన్,సంతోష్ చారి, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు రెండవసారి ఎన్నికతో సన్మానం



గండిపేట్, మార్చి 24 (నిజం చెపుతాం): హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నికైన సరాపు లక్ష్మణ్ గుప్త ను లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆ ద్వ ర్యం లో సన్మానించారు. అయితే రెండవసారి ఎన్నికైన తోపాటు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా కూడా లక్ష్మణ్ గుప్త దంపతులను సన్మానించారు. లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విప్పు వెంకట మతుర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి గుప్త, మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్తా, ఉపాధ్యక్షులు మల్లిపెద్ది రాములయ్య గుప్తా, మీడియా కమిటీ కొమురవెల్లి సుధాకర్ గుప్తా, జోనల్ సెక్రెటరీ పార్సి లక్ష్మణ్ గుప్త తోపాటు సన్మానించిన వారిలో ఉన్నారు

## పంటలను పరిశీలించిన వ్యవసాయ సహాయ సంచాలకులు



మాడ్గుల మార్చి 24 (నిజం చెపుతాం): శనివారం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి నష్టపోయిన పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు శోభారాణి మాడ్గుల మండలంలోని గ్రామాలలో పంటలను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా బ్రాహ్మణపల్లిలో నేలకు ఒరిగిన మక్కజొన్న చేను పరిశీలించడం జరిగింది.అదేవిధంగా మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలైన నాగిళ్ల, బ్రాహ్మణపల్లి,అన్నె బోయనపల్లి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల క్షేత్రాలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ పంటలకు సంబంధించిన నివేదికను వ్యవసాయ విస్తరణ అధికారుల క్షేత్రసందర్శన తర్వాత సిద్ధం చేస్తామని ప్రాథమిక అంచనా ప్రకారం 350 ఎకరాలలో 165 మంది రైతులకు నష్టం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి అరుణకుమారి,విస్తరణ అధికారులు రాజేష్ నాయక్, ప్రియాంక ఘోష్,నవ్య,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల29 న కవి సమ్మేళనం విజయవంతం చేద్దాం



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 24 షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయం -చైర్మన్ కొప్పుల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో..విశ్వ వాసు నామ ఉగాది పండుగ పురస్కరించుకొని షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో 29- మార్చి -2025 రోజు ఉదయం11 గంటల నుండి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని సోమవారం గ్రంథాలయ భవన కార్యాలయంలో గ్రంధాలయ శాఖ కమిటీ సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ మరియు గ్రంథాలయ జిల్లా చైర్మన్ గారు తదితర ముఖ్య నాయకులు కవి సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29 తేదీ రోజు కవి సమ్మేళనం మరియు ఉగాది పచ్చడి, కార్యక్రమం మరియు ముఖ్య అతిథులకు సత్కారాలు, మరియు కవి సమ్మేళనంలో నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు, అందజేస్తామని చైర్మన్ కొప్పుల మధుసూదన్ రెడ్డి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నక్క బాలరాజు యాదవ్, సి విరేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ క్యాసెట్టి శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ జూపల్లి చంద్రశేఖర్ సింగపాకా అనిల్ కుమార్, ఆర్గనైజర్ మరియు మీడియా సెక్రెటరీ అల్వాల దర్శన్ గౌడ్, ట్రెజరర్ నీళ్ల రవీందర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర అప్ప , డైరెక్టర్లు... రేఖల శ్రీకాంత్, అక్రమ్, ఫయాజ్, కాట్న రాజేష్ ,తూం కృష్ణారెడ్డి, చీపిరి శివరాంలు యాదవ్, ఆలోన్ పల్లి రాజు గౌడ్ ,కే రవి నాయక్, జుట్టు అనిల్ కుమార్, ఏ. అనిల్ కుమార్ యాదవ్, సమావేశంలో పాల్గొని ఉగాది కవి సమ్మేళనం విజయవంతం చేద్దామని ఏకగ్రీవంగా తీర్మానించారు

## వైభవంగా రంగనాయక స్వామి కల్యాణోత్సవం



మాడ్గుల మార్చి 24 (నిజం చెపుతాం):మాడ్గుల మండల పరిధిలోని పూర్వపు అందుగుల గ్రామపంచాయతీలోని కూభ్య తండా సమీపంలో వెలిసిన రంగనాయక స్వామి కళ్యాణోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగినట్టు దేవాలయ ధర్మకర్త వెంకట రామారావు తెలిపారు.ఈ కళ్యాణోత్సవానికి సమీప గ్రామాల ప్రజలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అందుగుల తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు,మాజీ ఎంపీటీసీ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు పురస్కారం...

### - సేవా రత్న పురస్కారం అందుకున్న సామాజిక కార్యకర్త రత్న సాన్వి సొసైటీ అధ్యక్షులు సత్యరాజ్ ఉపారప్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 24 ( నిజం చెపుతాం ) : రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ స్థాపించి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల వాసి సత్యరాజ్ ఉపారపు కు సేవా రత్న పురస్కారంవరించింది.సామాజిక సాహిత్య సాంస్కృతిక సేవా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన స్వర్ణ నంది సేవా రత్న పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తొలి చైర్మన్ శ్రీ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా సామాజిక సేవకులు రత్న సాన్వి సొసైటీ అధ్యక్షులు సత్యరాజ్ ఉపారపు సేవా రత్న పురస్కారం అందుకున్నారు.వివిధ రంగాలలో సేవల%శీ%దిస్తున్న వారిని ఎంపిక చేసి ఈ అవార్డు లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రెండేళ్ల క్రితం రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ప్రారంభించి నాటి నుండినేటి వరకు సామాజిక సేవలో



నిమగ్నమై నిరు పేదలకు విద్యార్థులకు అవసరమైన వారికి సహాయం అందిస్తూ సామాజిక సేవలో ముందుంటున్నారు. అనేక మంది విద్యార్థులకు సరైన దశ దిశలను నిర్దేశిస్తూ వారిని చైతన్య పరుచుటకు కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆయన అందించిన సామాజిక సేవా కార్యక్రమాలు విశేష కృషిని గుర్తించి వారు ఈ పురస్కరానికి ఎంపిక చేశారని తెలిపారు సత్యారాజ్ మాట్లాడుతూ నేను చేసిన సేవలకు



అవార్డు లభించడం చాలా సంతోషంగా ఉందని ఇక ముందు కూడా సామాజిక కార్యక్రమలతో ప్రజల్లో విద్యార్థుల ల్లో యువత లో చైతన్య పరిచేందుకు వారికీ నా వంతుగా సేవలు చేసేందుకు ముందు ఉంటానాని తెలిపారు.కార్యక్రమంలో జాతీయ వినియోగ దారుల మండలి అధ్యక్షులు మంధాడి కృష్ణ రెడ్డి,మహేందర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు తదితరులు ఉ న్నారు.

# జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ పై అవగాహన సదస్సు

### - డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు .

నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 24,(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హెూటల్లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోయే జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అధ్యక్షత వహించారు.ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అమ్దాన్, నిర్మల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ అఫ్సర్ యూసుఫ్ జాహి,ఖానాపూర్ ముధోల్ కో ఆర్డినేటర్ రాంభూపాల్ గారు ,రుద్ర భాస్కర్,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ ,హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతుందని, దీంతో 145 కోట్ల మంది ప్రజలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు జరుగుతున్న కుట్ర పై గ్రామ గ్రామాన తిరుగుతూ వివరించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారు జిల్లా కాంగ్రెస్ నాయకులతో రాజ్యాంగాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఏఐసీసీ కార్యక్రమం నిర్మించిన 20 నిమిషాల నిడివి గల వీడియోలు నాయకులు కార్యకర్తలకు చూపించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమభీమ్ రెడ్డి ,ఆనంద్ రావు పాటిల్ ,అబ్దుల్ హాది,పడిగెల భూషణ్ ,ఆలయ కమిటీ చైర్మన్ గంగోని బూరజ్,కొండ శ్రీనివాస్ రెడ్డి,జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ,యువజన ,మహిళా ,సేవాదళ్ నాయకులు కృష్ణ వేణి అల్లూరి ,ఎంబడి రాజేశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.







## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జగిత్యాల, మార్చి 24 (నిజం చెపుతా0) జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ



పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.


## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను అకస్మిక తనిఖీలు చేసిన..జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల, మార్చి 24 (నిజం చెపుతాం) సోమవారం రోజున జగిత్యాల పట్టణంలోని సూర్య గ్లోబల్ ప్రైవేట్ హై స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.పరీక్ష కేంద్రాల్లోని ఆయా రూములను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి. పరీక్షల నిర్వహణ సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రాము, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాలభైరవ షొడోష (16)వ మహా హావాన మహెూత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 24 ( నిజం చెబుతా%శీ%)కాళీ సమేత కాలభైరవ మందిరం ఉప్పల్ బాగయత్ నందు 22వ తారీకు అష్టమి నుండి ప్రారంభమైన కాలభైరవ స్వామి మహా హవన మహెూత్సవములు 24 వ తారీకు దశమి శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామి మందిరంలో విశేషమైన పూజలు జరుగుతున్నాయి కోట బాలకృష్ణ ఉషారాణి దంపతుల ఆధ్వర్యంలో కాలభైరవ మందిరంలో పూజా కార్యక్రమం వివరణ 24సోమవారం ఉదయం సుమారు 11:00 గంటలకు శనిగలతో అభిషేకం నిర్వహణ జరిగింది అనంతరం 16 సోడసి యోగిని మాతలకు (16) మందికి పూజ 12:00 గంటలకు యోగినీ సమేత కాలభైరవ మంత్ర హవనము 1-00 గంటలకు మహా నివేదన తర్వాత అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు జరిగాయి, అశేష భక్తజనం శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామివారి వారి పూజలో పాల్గొని కాళీ సమేత భైరవ కృపను పొందారు, అనంతరము ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు భక్తులకు తీర్థ ప్రసాదాల తో పాటు దీవెనలను అందించారు, ఈ



కార్యక్రమంలో కాలభైరవ దేవస్థానము కమిటీ సభ్యులు కాలభైరవుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## హైదరాబాద్ క్రీడా సేవా సంస్థ 10వ మహిళా దినోత్సవ అవార్డుల వేడుక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 24 (నిజం చెబుతాం) సోమవారము హైదరాబాద్ జేఎన్టీయూ మినీ ఆడిటోరియం ఆవరణలో హైదరాబాద్ క్రీడా సేవా సంస్థ పదవ సంవత్సర మహిళా దినోత్సవ అవార్డుల వేడుక ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీమతి వీరబోయిన రజితకు ఆమె చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఉత్తమ సేవ ఎక్సెంట్ అవార్డును ఈటల రాజేందర్ చేతుల మీదుగా వీరబోయిన రజిత కు ప్రధానం చేయడం జరిగింది, అనంతరము శాలువాతో ఘనంగా సన్మానించారు,

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 24 (నిజం చెబుతాం)సోమవారము ఉదయము ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కలిసి ఈ నెల 24 వ తేదీన ప్రపంచ క్షయవ్యాధి నివారణ సందర్భంగా ప్రజలకు క్షయవ్యాధి అవగాహన కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ ఉప్పల్ ప్రాంతంలో ఉన్న క్షయ వ్యాధి కలవారు తప్పనిసరిగా వైద్యులు సూచించిన విధంగా మందులు వాడలని మంచి పోషక పదార్థాలు తీసుకోవాలని అలా చేస్తే ఈ క్షయవ్యాధి పూర్తిగా నయం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్ టీబీ సూపెర్వైసోర్ శశిధర్ రెడ్డి ఫార్మసిస్ట్ నగేష్ సూపెర్వైసోర్ బోగా. ప్రకాష్ పాల్గొన్నారు .

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 24 (నిజం చెబుతా%శీ%)మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మహిళ దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో స్థానిక మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహిళలు సమాజానికి మూలస్తంభాలు. వారు కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే శక్తివంతమైన వ్యక్తులు. వారి కృషి, త్యాగం, అభిప్రాయ స్వాతంత్ర్యం మన అందరికీ ప్రేరణ.ప్రతి మహిళకు గౌరవం, సమానత్వం, ప్రోత్సాహం అందించేందుకు మనమందరం కృషి చేద్దాం.మహిళా శక్తి %-% దేశ అభివృద్ధికి పునాది అని స్త్రీ



%-%సమాజానికి ప్రేరణ, పురోగతికి మార్గదర్శి అని స్త్రీలు ముందుకెళ్తే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళా శక్తికి దారి చేసేద్దాం అని ప్రతి మహిళ గౌరవించబడే, స్వేచ్ఛగా తన కలలను నెరవేర్చుకునే సమాజాన్ని నిర్మించేందుకు



మనమందరం కృషి చేద్దాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే ను కలిసిన గౌడ సంఘం నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ మార్చ్ 24 (నిజం చెబుతాం)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పూరి లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి స్మశాన వాటికలో ప్రవారీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగిందిసానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని అన్నారు.నియోజక వర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు పల్లె రాజు కుమార్, నేర్ధం భాస్కర్, అర్జున్ , నవీన్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి...

**- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా**

కోదాడ రూరల్, మార్చి 24 ( నిజం చెపుతాం )ఐపీల్ క్రికెట్ సీజన్ సందర్భంగా యువత, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. ఎవ్వరూ కూడా క్రికెట్ బెట్టింగ్ లు పెట్టవద్దు అని ఈ సందర్భంగా ఎస్పీ గారు కోరారు. బెట్టింగ్ లు పెట్టడం ఒక చెడు వ్యసనము, ఇది నేరము. బెట్టింగ్ లకు అలవాటు పడితే ఆర్థికంగా నష్టపోతారు ఆత్మహత్యలు చేసుకుని కుటుంబాలు రోడ్డు పాలు చేస్తున్నారు అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడితే మళ్ళీ కోలుకోవడం కష్టం అవుతుంది, బెట్టింగ్ ముఠాల నుండి బెదిరింపు వస్తాయి, జీవితం విచ్చిన్నం అవుతుంది అని తెలిపినారు. ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది బెట్టింగ్ తిమింగలాలు నిర్వహించే ఒక వ్యాపారం అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయి విద్యార్థులు సెలవుల దృష్ట్యా ఖాలీగా అంటారు, ఒక్క పూట బదులు వల్ల సెలవుల ఉన్నాయి, కావున తల్లిదండ్రులు పిల్లల పై దృష్టి పెట్టాలి, వారికి అవసరానికి మించి డబ్బులు సమకూర్చవద్దు అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ



మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి.లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది.ఐపీల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఐపీల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలని ఎస్పి గారు కోరారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధానమంత్రి రాష్ట్రపతి చిత్రపటాలను ఏర్పాటు చేయాలి



- ఉప్పల్ జాతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షుడు మరినేని ఫణిందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 24 (నిజం చెబుతాం)ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కలిసి నరేంద్రమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిత్రపటము పెట్టాలని కోరడమైనది బీజేపీ అధ్య క్షుడు మర్నేని ఫణీంద్ర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాస్లగౌనవారు ధర్మారెడ్డి రాష్ట్ర మహిళామోర్చ అధ్యక్షరాలు శిల్ప రెడ్డి బల్వంతచారి బ్రహ్మాచారీ ఈగ లక్ష్మణ్ తీగ.విఠల్ రావు గ పంజాల శ్రవణ్ గౌడ్ శ్రీధర్ గుప్తా శ్రీనివాస్ గౌడ్ నర్సింహా రెడ్డి ,అంజిరెడ్డి మద్దెల పద్మ , నామ అనిత దువ్వల రమేశ్ గఆడెపు రమేశ్ మైనారిటీ నాయకులు సీదార్ల జాన్,భాగ్యరాజ్ , స్వామి గౌడ్ సతీష్,రాజు ఛారి,తదితరులు పాల్గొన్నారు .

## శాస్త్రవేత్తలు నూతన సాంకేతిక విధానాలపై రైతులను ప్రోత్సహించాలి

**- కెవికె కంపాసాగర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస రావు**

గరిడేపల్లి మార్చి 24 (నిజం చెపుతాం) సోమవారం రోజు కే.వి.కే గడ్డిపల్లి లో ఏర్పాటు చేసిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో కే.వి.కే కంపసాగర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులని, శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. శాస్త్రవేత్తలు రైతుల ఆదాయం రెట్టింపు కోసం కృషి చేయాలి అని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించాలి అన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలపై ప్రోత్సాహం, సమగ్ర వ్యవసాయ విధానాలు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యసాయం పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.వి. కే సీనియర్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జి డి.నరేశ్ 2024-25 వ సంవత్సరం లో చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. తదుపరి శాస్త్రవేత్తలు డి.నరేష్, సిహెచ్.నరేష్, ఏ. కిరణ్, డి. ఆదర్శ్, టీ. మాధురి, యన్.సుగంధి వారు చేపట్టిన కార్యక్రమాలను



వివరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డాట్ సెంటర్ కోఆర్డినేటర్ బి.అనిల్ కుమార్, నాబార్డు డీడీఎం ఎన్.సత్యనారాయణ, జి.అమరేందర్ రెడ్డి ఎస్ఐఆర్ డి బోర్ డైరెక్టర్, ఆర్. రవి ఏడిఏ హుజూర్ నగర్, డి. ప్రీతం కుమార్ మండల వ్యవసాయ అధికారి, ఎం. మహేష్ సూర్యాపేట జిల్లా ఉద్యానఅధికారి, యం వినయ్ కుమార్ డీడీఎం నాబార్డ్, ఆర్. రేవతి ఐసీడీఎస్ సూపర్వైజర్, ఎం. డి గౌస్మియ వివేకానంద ఎన్జీవో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శాస్త్రీయ సలహా సంఘ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి మోడల్ స్కూల్లో వ్యర్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ





గరిడేపల్లి మార్చి 24 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో వ్యర్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు జరిగిన ర్యాలీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మోడల్ స్కూల్లో పాఠశాల ఆవరణ చుట్టు ఉన్న పౌరులు తమ ఇంటి చెత్తను మరియు ఇతర వ్యర్థాలను పాఠశాలల ఆవరణలో వేస్తున్నారు. జాతీయ సేవా పథకం లో





భాగంగా, పౌర సమాజానికి స్పృహ కలిగించేలా, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా, చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జంపాల ప్రసన్నకు కుమారి మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చిన్న బాలయ్య మరియు ఉపాధ్యాయ సిబ్బంది మల్లికార్జున్ రెడ్డి, రమేష్, నాగుల మీరా మరియు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజ నిర్మాణ ప్రతి ఒక్కరి బాధ్యత





హుజూర్ నగర్ మార్చి 24 నిజం చెపుతాం న్యూస్ క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లింగగిరి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ అన్నారుప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా పి.హెచ్.సి లింగగిరి ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న రాత్రివేళలో జ్వరం, బరువు తగ్గటం, కల్లెలో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని, క్షయ వ్యాధి నిర్ధారణ అయినట్టయితే రోగికి ఉచితంగా మందులు అందించడంజరుగుతుందన్నారు. ఒక క్షయ రోగి నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ నూర్జహాన్ బేగం, సూపర్ వైజర్ పద్మ, ఎల్ టిరమేష్, నర్సింగ్ ఆఫీసర్లు మరియమ్మ ఎరగాని శివ, ఫార్మసిస్ట్ సంతోషి ఏఎన్ఎం లలిత, ప్రశాంతి మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

తుంగతుర్తి మార్చ్ 24 నిజం చెపుతాం రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలు వాటికోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు ఈరోజు వెంపటి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటింటా సర్వే చేసి తెలుసుకొని ఆ ఆ గ్రామ పార్టీ శాఖ సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రభుత్వం ఇచ్చే హామీల కోసం ఎదురుచూస్తున్నారని వంటగ్యాస్కు 500 కి ఇస్తామన్న హామీ అమలు కావడం లేదని మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు ఇవ్వడం లేదని రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం మొదలు కాలేదని ముఖ్యంగా ఎస్సారెస్పీ కాలువ నీరు సరిగా అందించక వేసిన పంటలు ఎండిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని గ్రామాలలో సర్వే





నిర్వహించి అర్హత కలిగిన వారికి ఇల్లరు నిర్మించాలని పింఛన్లు ఇవ్వాలని రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు ప్రభుత్వం అమలు చేసే విషయంలో జాప్యం చేస్తున్నందున 26వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి ఉన్నందున బాధితులు హాజరై ధర్నాలు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జాజిగాల ముత్తయ్య గోవిందా చారి నాగయ్య చంద్రయ్య ముత్తయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మరియు బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల నిర్మాణ కమిటీ

కోదాడ రూరల్ న్యూస్ తమ్మరబండపాలెం, మార్చి 24 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ పరిధిలో గల తమ్మరబండపాలెం గ్రామం రెండవ వార్డు మరియు నాలుగో వార్డు ఎస్సీ కాలనీలలో త్వరలో విగ్రహాల నిర్మాణం జరగనున్న సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రావ్ విగ్రహాల నిర్మాణం కొరకు



సహృదయంతో ఆలోచించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి (10,000/-రు.లు (పదివేల రూపాయలు) నగదు పూర్వకంగా అందజేసిన తమ్మరబండపాలెం నాలుగో వార్డుకు చెందిన కోదాడ పట్టణం ట్రాఫిక్ ఏఎస్ఐ కొంగల వెంకటేశ్వర్లు గారికి , గొర్రె నరేష్ (గ్రామపంచాయతీ కార్యదర్శి ) వారు నగదు పూర్వకంగా 10,000/- రూపాయలు అందజేసినారు. వారికి, మరియు విగ్రహ దాత బచ్చలకూరి జార్జి కుటుంబ సభ్యుల వారికి, మరో విగ్రదాతలు మాతంగి వారి కుటుంబ సభ్యులు( మాతంగి గాంధీ, ప్రసాదు, ప్రభాకర్ మొదలగువారు) వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, విగ్రహాల నిర్మాణం కొరకు తక్కువ సమయం మాత్రమే ఉన్నది. కావున ( కొత్త కాలనీ పాత కాలనీ ) రెండు కాలనీల వారు సహృదయంతో ఆలోచించి కమిటీ వారు నిర్ణయించిన ప్రకారం సకాలంలో సహాయ సహకారాలు అందించి విగ్రహాల నిర్మాణం కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు వంగూరు గోపి, మరియు కమిటీ సభ్యులు వంగూరు ఏసు పాదం, మాతంగి ప్రసాదు, గుండె రాజేష్, గొర్రె నరేష్, మాతంగి కోటేశ్వరరావు, మాతంగి రమేష్, గొర్రె జాన్, ఇరుగు నాగబాబు, వంగూరి నాగేశ్వరరావు, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ నీ విమర్శించే అర్హత కానీ స్థాయి కానీ కేటీఆర్ కి లేదు

**- జిల్లాయూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి విజయ్ భాస్కర్**

కోదాడ, మార్చి 24(నిజం చెపుతాం)సూర్యాపేట ఓ సభలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ తీవ్రస్థాయిలో ఖండించింది. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్టపాక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రెస్ మీట్ లో,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భాస్కర విజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ గౌడ్ మాట్లాడుతూ..అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి కానీ అర్హత కానీ కేటీఆర్ కి లేదని. పదేళ్ల పరిపాలనలో ఇచ్చిన హామీలు ఇచ్చినట్టుగానే మిగిల్చి తెలంగాణను అప్పుల పాలు చేసి పురుగులా పీల్చుకుతిన్న వైనం కల్వకుంట్ల కుటుంబాన్నిదని పేర్కొన్నారు..ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు చేస్తున్న నిర్విరామ అభివృద్ధిపై అసూయతో తట్టుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్ దిష్టిబొమ్మ తగలబెట్టడం కూడా మాకు ఇష్టం లేదని, దిష్టిబొమ్మ తయారీకి మూగ జీవాలు తినే మోపు గడ్డి వాడటం కూడా ఇష్టం లేదని పేర్కొంటూ కేటీఆర్ చిత్రపటాలను వినూత్న రీతిలో చేతితో చించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ యూత్ నాయకులు దొంతగాని నరసింహారావు, కొండ నరేష్, గుండు వినయ్సోషల్ మీడియా వారియర్స్ సుమంత్ షరీఫ్, యడవల్లి వెంకటేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.